
అలుపెరుగని అవిశ్రాంత యోధుడు... అన్నీ తానై... అందరివాడైన
'అజయన్న' కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయ భావజాలం పుణికి పుచ్చుకున్న "పువ్వాడ" వంశజుడు.
కాకలు తీరిన కమ్యూనిస్టు దిగ్గజం కామ్రేడ్ పువ్వాడ నాగేశ్వరరావు గారి తనయుడు.
జనం గోస అతని బాస... జనం మాట అతని బాట... ఎన్ని అడ్డంకులు... ఒడిదుడుకులు, ఒత్తిడులు ఎదురైనా... ఎదురు నిలిచిన ధీరోదాత్తుడు.
జనం మెచ్చిన సుపరిపాలకుడు. మళ్ళీ రావాలని జనం మరీ మరీ కోరుకుంటున్న సిసలైన జననేత. అధికారం ఉన్నా... లేకపోయినా నిత్యం జనంతో అడుగులో అడుగుగా కదులుతూ అందరి క్షేమం అడుగుతూ అందరివాడిగా అన్నా అంటే నేనున్నానంటూ బరోసా ఇస్తూ... భుజం తడుతూ... గుండె గుండెను పలకరిస్తూ వారి ఆత్మీయతా అభిమానాలను మూట కట్టుకుంటూ జనహృదయ సాగర తరంగాలపై సాగే నావికుడిగా మన "అజయన్న" మళ్ళీ రావాలన్నదే జనం ఆకాంక్ష... స్వప్నం... బహుభాషా కోవిదుడు, రాజకీయాలకు సాహసం నేర్పిన విక్రమార్కుడు. చెక్కు చెదరని విశ్వసనీయతకు బిఆర్‌యస్ ప్రతీక అని పదే పదే స్పష్టం చేస్తున్న కీలకనేత. KCR అభిమాన పుత్రుడు... తన ప్రియమిత్రుడు KTR కు తలలో నాలిక. రాష్ట్రంలో వర్తమాన దుస్థితిని తూర్పారపడుతూ ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ జన శ్రేయమే తన మాటగా... బాటగా... బిఆర్‌యస్ సిద్ధాంత భావజాలమే చోదకశక్తిగా ముందుకు సాగుతున్న మన 'అజయన్న' తన పదవీ కాలంలో శ్రీ KCR, శ్రీ KTR గార్ల తోడ్పాటుతో దిశానిర్దేశంతో ఖమ్మం నియోజక వర్గాన్ని రాష్ట్రానికే ఒక రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దారు. అభివృద్ధి, సంక్షేమం అనే గులాబి రేకులతో నగరాన్ని సర్వాంగ సుందరంగా మలిచారు. ఖమ్మం నియోజకవర్గ తొలి మంత్రివర్యునిగా... రాష్ట్ర రవాణా శాఖామంత్రిగా పలు సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. వాటిలో భాగంగా ఖమ్మం బైపాస్ రోడ్‌లో అధునాతన నూతన బస్టాండ్, జంట నగరాలకు ధీటుగా ఐటి హబ్... వ్యాపారస్తులకు, ప్రజలకు అనువైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పేదోడి సొంత ఇంటి కలలను నిజం చేస్తూ, భారీ స్థాయిలో ఖమ్మంలో టేకులపల్లి, శివాయిగూడెం, వైయస్ఆర్ నగర్‌లో వేలాది మందికి ఉచిత డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ, ఎన్.యస్.పి. కాలవ కరకట్టల సుందరీకరణ, ఎన్.యస్.పి. వాక్‌వేకు సొగసులు, నగర వాసులకు ఆహ్లాదకరమైన లకారం మినీ ట్యాంక్‌బండ్, వాకర్స్ ప్యారడైజ్ ఏర్పాటు... యోగా కేంద్రము, ఓపెన్ జిమ్‌లు, పార్కులు, చెరువు కట్టలు సుందరమైన ట్యాంక్‌బండలుగా మార్చిన ఘనత 'అజయన్న'దే. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా చెరువులు, పైపు లైన్లు ఏర్పాటు. శ్రీ KTR చేతుల మీదుగా మిషన్ భగీరథ క్రింద 45వేల ఇళ్ళకు నల్లా కనెక్షన్లు... ప్రధాన రోడ్ల విస్తరణ, ఇన్నర్ రింగ్ రోడ్, ధంసలాపురం ఫ్లై ఓవర్, పలు కల్వర్టుల నిర్మాణం అన్ని రోడ్లకు సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, ప్రధాన కూడళ్లలో గ్రీనరీ, ఫౌంటైన్ల ఏర్పాటు. నగరానికి వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ ఓ మణిహారం. శ్రీ టౌన్ ప్రాంత ప్రజల కోరిక మేరకు గోళ్ళపాడు ఛానల్ ప్రక్షాళన... దశాబ్దాల పాటు పోరాడుతున్న మున్నేరు వరద బాధితుల విముక్తికై సుమారు 800 కోట్ల రూపాయలు వెచ్చించి మున్నేరుకి ఇరువైపులా కరకట్టల నిర్మాణం మరియు మున్నేరు పాత వంతెన స్థానంలో తీగల వంతెన ఏర్పాటు, ప్రభుత్వ మెడికల్ & డెంటల్ కాలేజ ఏర్పాటు, ఖిల్లా అభివృద్ధి మరియు జాఫర్ బావి పునర్నిర్మాణం గావించిన ఘనత పువ్వాడ 'అజయన్న' దే మరియు నియోజక వర్గంలోని రఘునాథపాలెం మండలాన్ని కోట్లాది రూపాయల నిధులతో సకల సదుపాయాల కల్పన... ఇవన్నీ రేఖామాత్ర వివరాలే... 'అజయన్న'పాలనా పటిమకు దీక్షా దక్షతలకు అనవాళ్లు. ఖమ్మం జిల్లా అభివృద్ధితో పాటు, పార్టీ కార్యకర్తల సంక్షేమాన్ని పట్టించుకునే 'అజయన్న' అంటే ఎవరికి ఇష్టం ఉండదు. అందుకే అన్నా మళ్ళీ... నువ్వే... రావాలి.... నీ పుట్టిన రోజున అదే మా అందరి శుభాభిశంసన. ఇలాగే మా 'అజయన్న' శతాధిక వసంతాలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ... జన్మదినోత్సవ శుభాకాంక్షలు. నేడు మమత వైద్యకళాశాల ప్రాంగణంలో జరుగబోయే బిఆర్‌యస్ పార్టీ మినీ ప్లీనరీ ఆత్మీయ సమ్మేళనానికి హాజరవుతున్న మన ప్రియతమ నేత, మాజీ మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్‌రావు గారికి మరియు రాష్ట్ర, జిల్లా, నగర అతిరథ మహా నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు
స్వాగతం - శుభ స్వాగతం.
జన్మదిన మరియు ప్లీనరీ వేదిక
మమత మెడికల్ కాలేజ ప్రాంగణం, ఖమ్మం.
సమయం :
సాయంత్రం గం॥ 5.00 లకు
కూరకుల నాగభూషణం
గుండాల కృష్ణ (RJC)
బచ్చు విజయ్ కుమార్
కర్నాటి కృష్ణ
41వ డివిజన్ కార్పొరేటర్
పగడాల నాగరాజు - శ్రీవిద్య
53వ డివిజన్ కార్పొరేటర్
జెరెడ్డి నాగచంద్రారెడ్డి
యం.డి. ఖమర్
షేక్ మగ్బుల్
23వ డివిజన్ కార్పొరేటర్
నాగండ్ల కోటేశ్వరరావు
6వ డివిజన్ కార్పొరేటర్
శీలంశెట్టి రమా వీరభద్రం
51వ డివిజన్ కార్పొరేటర్
కూరాకుల వలరాజు
14వ డివిజన్ కార్పొరేటర్
దండా జ్యోతిరెడ్డి
4వ డివిజన్ కార్పొరేటర్
పసుమర్తి రామ్మోహన్‌రావు
36వ డివిజన్ కార్పొరేటర్
బుడిగం శ్రీనివాసరావు
45వ డివిజన్ కార్పొరేటర్
పల్లా రోజ్‌లీనా
22వ డివిజన్ కార్పొరేటర్
బుర్రి వెంకట కుమార్
52వ డివిజన్ కార్పొరేటర్
ముక్కాల కమల
30వ డివిజన్ కార్పొరేటర్
తోట రామారావు - గోవిందమ్మ
48వ డివిజన్ కార్పొరేటర్
మాటేటి అరుణ నాగేశ్వరరావు
47వ డివిజన్ కార్పొరేటర్
చిక్కసాని ప్రశాంతలక్ష్మి జస్వంత్
20వ డివిజన్ కార్పొరేటర్
శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారు
మాజీ మంత్రివర్యులు
SRINIVASA ADS / 9440160904


నిగర్వి, నిరాడంబరులుస్నేహశీలి, మాజీ మంత్రివర్యులు
గౌ॥ శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్‌గారికి జన్మదిన శుభాకాంక్షులు
మీరు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని
మనసారా కోరుకుంటూ
గౌ॥ శ్రీ పువ్వాడ
అజయ్‌కుమార్ గారు
మాజీ మంత్రివర్యులు
రావులపల్లి సునీల్
ఎండిఎస్
సునీల్ మల్టీస్పెషాలిటీ డెంటల్ క్లినిక్, పాల్వంచ
రావులపల్లి పృథ్వీ
బీఆర్ఎస్ నాయకులు దుమ్ముగూడెం మండలం
రావులపల్లి రాంప్రసాద్ - పద్మావతి
బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భద్రాచలం


జననేతకు జన్మదిన శుభాకాంక్షలు
నిగర్వి, నిరాడంబరులుస్నేహశీలి, మాజీ మంత్రివర్యులు
గౌ॥ శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్‌గారికి జన్మదిన శుభాకాంక్షులు
మీరు మరెన్నో జన్మదిన వేడుకలు
జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ
గౌ॥ శ్రీ పువ్వాడ
అజయ్‌కుమార్ గారు
మాజీ మంత్రివర్యులు
భీమ శ్రీధర్ - శ్రీవల్లి
బీఆర్ఎస్ నాయకులు, 60వ వార్డు కార్పొరేటర్, కొత్తగూడెం

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 19, ఏప్రిల్ 2026 16 పేజీలు



# దిగొచ్చిన ప్రభుత్వం

సత్తుపల్లి ప్రభాతవార్త : ఉమ్మడి నల్గొండ జిల్లాలో సంవత్సరాలుగా కొనసాగుతున్న ధాన్యం బకాయిల సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 201920 నుంచి 202324 వరకు రైస్ మిల్లర్లకు చెల్లించాల్సిన సుమారు రూ.600 కోట్ల బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో జిల్లాలో వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో కొత్త ఊపు కనిపిస్తోంది. ధాన్యం కొనుగోళ్లలో కీలక పాత్ర పోషిస్తున్న రైస్ మిల్లర్లతో ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన చర్చలు ఫలప్రదంగా మారాయి. ముఖ్యంగా డిఫాల్ట్‌గా గుర్తించిన మిల్లర్లపై ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తూ నోటీసులు జారీ చేయగా, వారు కూడా పెండింగ్ బకాయిల క్లియరెన్స్‌కు ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

- బకాయిల చెల్లింపులకు కసరత్తు ముమ్మరం
- ఫలించిన మిల్లర్ల చర్చలు.. డిఫాల్ట్ మిల్లర్లకు జలక్
- బకాయిలకు విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- ధాన్యం దిగుమతికి అంగీకరించిన మిల్లులు
- ఊపందుకోనున్న దాన్యం కొనుగోలు

2లో

## రామాలయంలో ఉద్రిక్తత



తూర్పుమెట్లవైపు ఉన్న దుకాణాల కూల్చివేత

ముందస్తు సమాచారం లేదని షాపు యజమానుల బైఠాయింపు

అనేకసార్లు నోటీసులు ఇచ్చామని అధికారుల వివరణ

2లో

భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయం తూర్పు వైపు ఉన్న ఐదు దుకాణాలను శనివారం భద్రాద్రి దేవస్థానం, రెవిన్యూ, పంచాయ తీ అధికారులు తొలగించారు. వచ్చే నెల నుంచి రామాలయం అభివృద్ధి పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ కూల్చివేత లను అధికారులు చేపట్టారు. కాగా తమకు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అప్పటికప్పు డు అధికారులు వచ్చి మూకుమ్మడిగా, కనీసం సామాన్లు సైతం బయటకు తరలించుకునే సమయం ఇవ్వకుండా జేసీబీతో కూల్చివేయడంపై దుకాణదారులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణ దారులు కొందరు తమ వద్ద అనుమతి పత్రాలు ఉన్నాయని, ఒక షాపుకు సంబంధించి రిజిస్ట్రేషన్ కూడా ఉందని చెప్పినప్పటికీ వినిపించుకోకుండా దుకాణాలను బలవంతంగా తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు.

భద్రాచలం, ప్రభాతవార్త

## వానకాలం సాగుకు పూర్తి సన్నద్ధత

నాణ్యమైన విత్తనాల సరఫరాపై

తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ దృష్టి

జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యం

30 వేల క్వింటాళ్ల విత్తనాల సరఫరా ప్రణాళిక

వరితో పాటు పెసర, మినుము, కంది విత్తనాల సరఫరా

అన్ని రకాల విత్తనాల పంపిణీలో సహకార

సంఘాలు చురుకుదనం అవసరం

ఖమ్మంలో డీలర్లు, సహకార సంఘాలతో

సమీక్షలో చైర్మన్ అన్వేష్ రెడ్డి

2లో




ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త: రాబోయే వానకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు సమయానికి నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని విత్తన డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయండి

## - జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి




**సారపాక, ప్రభాతవార్త:** తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబీ నర్సా రెడ్డి అన్నారు. బూర్గంపహాడ్ మండల కమిటీ సమావేశం అబీదా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ రైతాంగం సమస్యలపై నిరంతరం పోరాడుతూ వ్యవసాయ రంగాన్ని రక్షి ంచటనికి కృషి చేస్తున్న అఖిల భారత కిషన్ సభ అనుబంధంగా తెలంగాణ రైతు సంఘం పని చేస్తుందని, అన్నారు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతు సంఘం రాష్ట్ర 3 వ మహాసభలు ఏప్రిల్ 23 24 25 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరుగుతున్నాయని ,ఈ మహాసభ జయప్రదం చేయాలని విజయవంతం చేయాల్సిన అవసరం రైతంగం పై ఉందని, ఈ మహాసభలకు రైతులు వ్యాపారస్తులు అందరూ హార్దిక, ఆర్థికం సహకారాన్ని అందించాలని కోరారు,అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెచ్చిన నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతంగానికి మద్దతుగా పోరాడుతున్నదని అన్నారు.వ్యవసాయాన్ని కార్పొరేట్లకు ఒప్పు చెప్పాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వం, విధానాలని ఎండగట్టి వ్యవసాయాన్ని రక్షి ంచటం కోసం ఢిల్లీ కేంద్రంగా 13 నెలల పాటు మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతంగాన్ని సమీకరించి పోరాడి విజయం సాధించిందని గుర్తు చేశారు.ప్రభుత్వం తాతకాలికం గా వెనక్కి తగ్గిన రైతంగానికి ప్రమాదం పొంచే ఉన్నది, దేశంలో రైతంగం ప్రధానంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం మద్దతు ధర పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాండవుల రామనాథం, బయ్యా

# చిన్నారులకు సెల్ ఫోన్లు ఫాస్ట్ ఫుడ్‌లు దూరంగా ఉంచాలి

## - అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్లు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** చిన్నారులలో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రతిరోజు తీసుకునే ఆహారం స్థానంలో పోషకాలు మెండుగా ఉండే చిరుధాన్యాలు తీసుకోవడం వలన విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజ లవణాలు లభిస్తాయని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలోని రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన పోషణ్ పోషణ పక్వాడ్ మరియు పోషణ అభియాన్ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ బి రాహుల్ తో పాటు ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నపిల్లలకు పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు మరియు రక్తం వృద్ధి ఎదుగుదల, రోగ నిరోధక శక్తి పెరిగి జీవ క్రియ మెరుగుపరిచి శరీరం సమర్థవంతంగా పనిచేయడానికి తప్పనిసరిగా ఈ చిరుధాన్యాలు క్రమం తప్పకుండా ప్రతిరోజు అందించాలని మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నుండి ఆహారం తెచ్చి పిల్లలకు ఇవ్వకూడదని, ఇంటిలో సహజంగా చేసిన ఆహారాన్ని మాత్రమే ఇవ్వాలని ఆయన అన్నారు చిప్స్ కురుకురే వంటి జంక్ ఫుడ్స్ కు బదులు శనగలు పప్పులు పల్లీలు చిరుధాన్యాలతో తయారైన పాప కార్న్ పండ్లు ఆరోగ్యకరమైన స్నాక్స్ ను అందించాలని అన్నారు పౌష్టికాహారంతో పాటు సరైన సమయానికి టీకాలను వైద్య సిబ్బందిచే చేయించాలని అన్నారు అనంతరం ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ బేటి పడావో బేటి బచావో అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించి గర్భిణీ స్త్రీలు పుట్టే బిడ్డ ఆడపిల్ల మగపిల్లల తెలుసుకోవడానికి ఎక్కువ శాతం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి స్కానింగ్లు చేయించి ఆడపిల్ల ఉంటే గర్భధారణ చేసుకుంటున్నారని అలా చేయడం చాలా నేరమని ఆడపిల్లగాని మగ పిల్లవాడు గాని పుట్టిన ప్రతి బిడ్డకు ప్రభుత్వం ఎన్నో రకాల సౌకర్యాలు కల్పిస్తున్నదని అన్నారు. చిన్నారులకు ఎక్కువ శాతం వారికి సులభంగా అరిగే చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తినిపించాలని, చక్కెర మరియు తీపి పదార్థాలకు దూరంగా ఉంచాలని అవి వాడడం వలన జ్ఞాపక శక్తి ఆలోచన వికాసం, చిన్నపిల్లలకు దెబ్బతింటాయని చిన్నపిల్లలకు మొబైల్ ఇవ్వడం ద్వారా కంటిచూపు, మెదడు అభివృద్ధిపై చెడు ప్రభావం చూపుతోందని ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఇవ్వడం వలన రోగ నిరోధక శక్తి పెరిగి మెదడు అభివృద్ధి చెందుతుందని చిన్నపిల్లలను ఇంట్లో బయట ఆడుకునేందుకు వీలు కల్పించడం వలన శారీరక నైపుణ్యాలు మెరుగవుతాయని, తల్లిదండ్రులు ఎక్కువ సమయం చిన్న పిల్లలతో గడిపితే పిల్లల యొక్క మేధాశక్తి పెరిగి వారి అభివృద్ధికి ఎదుగుదలకు మార్గదర్శకులం అవుతామని అన్నారు అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించి బేటి బడావో బేటి బచావో కిట్లు అలాగే నాలుగు సెక్టార్ల అంగనవాడి టీచర్లకు మొబైల్ ఫోన్లను అందించారు ఈ కార్యక్రమంలో డిడబ్ల్యువో స్వర్ణలత లేనినా తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ సిడిపిఓ జ్యోతి మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, ఏపీఎం జగదీష్ మాజీ జెడ్పిటిసి అన్నే సత్యనారాయణ సర్పంచులు కుంజ కనకరత్నం మట్ట వెంకటేశ్వర్లు పోడియం సుబ్బారావు, కల్లూరి ఆదినారాయణ మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాష్ రాజ్ వాఖ్యలపై హిందూ సంఘాలు మండిపాటు

## - దిష్టిబొమ్మ దగ్ధం

## - చర్యలు తీసుకోవాలని డిమాండ్



**చర్ల, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త):**

హిందూ దేవతలపై సినీ నటుడు ప్రకాష్ రాజ్ చేసిన వాఖ్యలపై సనాతన వాదులు హిందూ సంఘాలు భగ్గుమన్నాయి. ఇటీవల ప్రకాష్ రాజ్ ఒక సెమినార్ లో హిందువుల ఆరాధ్య దేవతలయిన శ్రీరాముడు సీతాదేవి లక్ష్మణుడిపై వివాదాస్పద వాఖ్యలు చేసిన విషయం విదితమే. ప్రకాష్ రాజ్ వాఖ్యలను నిరశనగా శనివారం సాయంత్రం చర్లలో సనాతన హిందూ పరిరక్షణ కమిటీ, విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ ఆద్వర్యంలో నిరశన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రకాష్ రాజ్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ప్రకాష్ రాజ్ పై ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని హిందుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన అతనిపై కేసు నమోదు చేసి చేయాలని అన్నారు.సినీరంగ నిర్మాణ దర్శకులు ప్రకాష్ రాజ్ కు అవకాశాలు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు ఎడారి భూపతి శివరాజు కిషోర్ జవ్వాది మురళీకృష్ణ మైనేని పద్మజ మీసాల శ్రీనివాస్, కీర్తి సురేష్, సన్యాసి నాయుడు, ఇరసవడ్ల రాము, సాయి, పామార్ బాలాజి, వేములపల్లి ప్రవీణ్ బాబు, వీరాచారి, వేణుగోపాల్ సాయి ముదిగొండ సతీష్ వలస లింగమూర్తి చిట్టిబోతుల వేణు భద్రం పామర్రు బాలజీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంలో బిఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరీ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**




బిఆర్ ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవానికి ముందుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నేడు ఖమ్మం పట్టణంలోని మమత కాలేజీ గ్రౌండులో బిఆర్ ఎస్ పార్టీ మినీ ప్లీనరీకి పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరవ్వాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మినీ ప్లీనరీ కి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని అన్నారు. అన్ని అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, బిఆర్ టీయూ నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొనాలని కోరారు.




# ఏరియా ఆసుపత్రిలో క్షేత్రస్థాయి కాయకల్ప బృందం తనిఖీ



**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం రాష్ట్ర స్థాయి కాయకల్ప బృందం క్షేత్రస్తాయి పరిశీలన చేసింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణను పరిశీలిచారు. కాయకల్ప రాష్ట్ర బృందం సభ్యులు డాక్టర్ రఘు పూజారి, డాక్టర్ జోష్న, శైలజలు ఆసుపత్రిలోని అన్ని వార్డులు, అత్యవసర విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సమయంలో రోగులకు అందుతున్న వైద్యసేవల నాణ్యత, సిబ్బంది పనితీరు, వార్డుల నిర్వహణ, పారిశుద్య పద్దతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో అనుసరిస్తున్న పర్యావరణ పరిరక్షణ పద్దతులు, వ్యర్థాల నిర్వహణ వివరాలు సేకరించారు. అనంతరం రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న చికిత్స, ఆసుపత్రిలో సౌకర్యాల గురించి ఆరా తీశారు. సిబ్బందితో కలిసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణ, ఆర్ఎంవో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, సంతోష్ నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాబ్‌మేళాకు అనూహ్య స్పందన వచ్చింది

## - ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్

**భద్రాచలం, కల్చరల్ ప్రభాతవార్త:**




భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు. శనివారం భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ఆవరణలో కెరీర్ డెవలప్మెంట్, ప్లేస్మెంట్ సెల్ , కెమిస్ట్రీ విభాగం సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాకు భద్రాచలం పరిసర ప్రాంతాల నుండి 248 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ప్లేస్మెంట్ సెల్ఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ రాగసమ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎంపిక ప్రక్రియలో ప్రముఖ సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. పలు దఫాలుగా జరిగిన ఇంటర్వ్యూల అనంతరం మొత్తం 55 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎంపికైన అభ్యర్థులకు పలు సూచనలు ఇస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇలాంటి జాబ్ మేళాలు ఒక చక్కని వేదికని, ఎంపికైన అభ్యర్థులు క్రమశిక్షణతో పనిచేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కోఆర్డినేటర్ డాక్టర్ రాగ సుమ మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ప్రతిష్టాత్మక కంపెనీలతో ఇలాంటి డ్రైవ్ లు నిర్వహిస్తామని అన్నారు. అదేవిధంగా కెమిస్ట్రీ విభాగాధిపతి హిమజ జాబులో సెలెక్ట్ అయిన అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, ప్లేస్మెంట్ సెల్ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యకు ప్రత్యేక గుర్తింపు ఆక్స్‌ఫర్డ్ స్కూల్

**- పరిమిత సీట్లుకు అడ్మిషన్లు ప్రారంభం**
**- ఉత్తమ ఫలితాలు.. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం**
**- ఆక్స్‌ఫర్డ్ స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జాఫర్ మతిన్**

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఖమ్మం నగరంలోని ప్రముఖ విద్యాసంస్థ ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో 2026 27 విద్యా సంవత్సరానికి నూతన అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. నాణ్యమైన విద్యను అందిస్తూ తిరుగులేని ఫలితాలు సాధిస్తున్న ఈ విద్యాసంస్థలో ప్రవేశాల కోసం తల్లిదండ్రులు, విద్యార్థులు ఆసక్తి చూపుడం విశేషం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విశేషా ఆదరణ పొందిన ఈ స్కూల్లో సీటు లభించడం అంటే విద్యార్థి భవిష్యత్తు ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయడమే తరువాయి.

**- పరిమిత సీట్లు - తిరుగులేని ఫలితాలు..**

ఈ సందర్భంగా "ప్రభాతవార్త ప్రతినిధి"తో స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జాఫర్ మతిన్ మాట్లాడుతూ, ప్రతి తరగతికి పరిమిత సంఖ్యలోనే సీట్లు అందుబాటులో ఉన్నాయని, తిరుగులేని ఫలితాలు సాధిస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ప్రేమానురాగాలు పొందడం తమ స్కూలు సాధిస్తున్న ప్రగతికి నిదర్శనమని పేర్కొన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆలస్యం చేయకుండా వెంటనే అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

**- నాణ్యమైన విద్యతో ప్రత్యేక గుర్తింపు..**

ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థులకు అకాడెమిక్ పరంగా మాత్రమే కాకుండా, సర్వాంగ సుందరంగా సువిశాల భవనంలో దృఢమైన బోధనకు ప్రాధాన్యత ఇస్తూ పాఠ్యేతర కార్యకలాపాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా సమానంగా ప్రోత్సహిస్తోంది. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఆధ్వర్యంలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తూ, ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని జాఫర్ మతిన్ వెల్లడించారు.




**- అత్యాధునిక సదుపాయాలు**

స్కూల్‌లో ఆధునిక తరగతి గదులు, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు, అంతరిక్ష పరిశోధన పై విద్యార్థుల్లో అవగాహన పొందేందుకు శాటిలైట్ సైన్స్ కంప్యూటర్ ల్యాబ్స్, లైబ్రరీ వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహించబడుతున్నాయి. విద్యార్థుల భద్రత, శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని చర్యలు తీసుకుంటున్నామని యాజమాన్యం తెలిపింది.

**- తల్లిదండ్రుల విశ్వాసం - విద్యార్థుల విజయాలు..**

గత కొన్నేళ్లుగా స్కూల్ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ విజయాల వల్ల తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరిగిందని, అదే అడ్మిషన్లకు పెరుగుతున్న డిమాండ్‌కు కారణమని పేర్కొన్నారు.

**- అడ్మిషన్ విధానం**

అడ్మిషన్ల కోసం విద్యార్థుల ప్రాథమిక అర్హతలు, గత విద్యా ప్రగతి ఆధారంగా ఎంపిక చేపడతామని స్కూల్ యాజమాన్యం తెలిపింది. ప్రవేశ పరీక్షలు కూడా నిర్వహించే అవకాశం ఉందని వెల్లడించారు.

విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సరైన పాఠశాల ఎంపిక చాలా ముఖ్యమని, ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో నాణ్యమైన విద్యతో పాటు విలువల ఆధారిత బోధన అందించబడుతుందని జాఫర్ మతిన్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు ఉత్తమ విద్య అందించాలని కోరారు.

## వన్ టౌన్ పోలీసులు ఆధ్వర్యంలో అరైవ్.. అలైవ్ కార్యక్రమం

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** ఖమ్మం వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ఖీఅరైవ్ అలైవ్ కార్యక్రమం సందర్భంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్, అపోజిట్ డ్రైవింగ్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడ్ వంటి ట్రాఫిక్ నియమాలను పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని,ఇలా మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. అలాగే మైనర్లకు వాహనాలు అందజేయవద్దని, అలా చేస్తే వాహన యజమానిపై




కేసు నమోదు బడుతుందని, వాహన దారులు తప్పక హెల్మెట్ ధరించడంతో పాటు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి వుండాలన్నారు. ముఖ్యంగా వాహనంపై ప్రయాణించే సమయం లో సెల్ ఫోన్ మాట్లాడవద్దని సూచించారు.

## ట్రిబుల్ రైడింగ్, హెల్మెంట్ లేని వారికి టౌన్ ఏసిపి కౌన్సిలింగ్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా నగరంలో హెల్మెట్ లేకుండా ట్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వాహనదారులకు ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ..రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. వేగం నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి అంశాలు అత్యంత కీలకమన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటించాలని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్




ఫోన్ వినియోగించకూడదని తెలిపారు.ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవిస్తూ వాహనాలు నడపడం ప్రతీ పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.కార్యక్రమంలో ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, ఎస్సై పాల్గొన్నారు.

## ఖమ్మం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కృత్రిమ కాళ్లు పంపిణీ

**ఖమ్మం టౌన్ ప్రవాతవార్త ఏప్రిల్ 18:** ఖమ్మం రోటరీ క్లబ్ వారి ఆహ్వానం మేరకు నాగండ్ల దీపక్ చౌదరి అధ్యక్షులు డీ సీ సీ , ఖమ్మం కార్పొరేషన్ కృత్రిమ కాళ్ళు పంపిణీ చేసినారు వారు మాట్లాడుతూ మానవ సేవ ఏ మాధవ సేవ అని ఇటువంటి సేవ కార్యక్రమంలో పాల్గొనటం తన అదృష్టం అని చెప్పారు .రోటరీ క్లబ్ వారు దాతల సహకారం తో ఇప్పటివరకు 4 కోట్ల రూపాయలు వెచ్చించి డయాగ్నొస్టిక్ సెంటర్ .కృత్రిమ కాళ్ళు తయారు చేసే .పరికరాలు పనిముట్లు తో సేవలు అందిస్తున్నారు అని తెలియపరిచారు .రోటరీ వారు చేసే సేవలను కొనియాడుతూ మీరు ఏ కార్యక్రమం చేసిన తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని చెప్పారు . రోటరీ చైర్మెన్ దొడ్డపనేని సాంబశివరావు మాట్లాడుతూ దీపక్ చౌదరి 45 డివిజన్ లో ప్రొద్దున 5 గంటలనుంచి తన జీప్ లో తిరుగుతూ 8.30 దాక పనులను పర్యవేక్షి చే వారు అని తెలిపారు . ప్రజా సమస్యల పట్ల అంకిత భావం తో పనిచేసేవారు అని రాబోయే



రోజులలో రాజకీయాలలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అని ఆశీర్వదించారు .తరువాత కోసూరి ప్రసాదు , ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలుపుతూ వారికి కృత్రిమ కాళ్ళు ఇవ్వటం తో వారి కాళ్ళ మీద వారు బ్రతుకుతూ సమాజంలో అందరికి ఆదర్శవంతం గ ఉన్నారు అని కొనియాడారు .రోటరీ క్లబ్ బాధ్యులు దొడ్డపనేని సాంబశివ రావు మల్లాది వాసుదేవ్.కార్యక్రమానికి చైర్మన్ బాణాల నారాయణ , ముజీబ్ , ప్రధాన కార్యదర్శి , కార్యదర్శులు కోనేటి నారాయణ , దేవర వెంకన్న , పర్సా రంగా రావు , చకిలం జనార్దన్ రావు , గురజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్.. అలైవ్ కార్యక్రమం

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** ఖమ్మం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో




శనివారం బాటా సెంటర్‌లో అరైవ్ అలైవ్ కార్యక్రమం సందర్భంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్, అపోజిట్ డ్రైవింగ్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడ్ వంటి ట్రాఫిక్ నియమాలను పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కల్పించారు.మీ కుటుంబ యోగ క్షేమాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని,ఇలా మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. అలాగే మైనర్లకు వాహనాలు అందజేయవద్దని, అలా చేస్తే వాహన యజమానిపై కేసు నమోదు బడుతుందని, వాహన దారులు తప్పక హెల్మెట్ ధరించడంతో పాటు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి వుండాలన్నారు. ముఖ్యంగా వాహనంపై ప్రయాణించే సమయం లో సెల్ ఫోన్ మాట్లాడవద్దని సూచించారు.

## వాహనం నడిపే సమయంలో నిబంధనలు తప్పనిసరి

**- రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్**

**రఘునాథపాలెం, ఏప్రిల్ 18(ప్రభాతవార్త):**




వాహనం నడిపే సమయంలో నిబంధనలు తప్పనిసరని రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ అన్నారు.శనివారం రోడ్డు భద్రతపై వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తూ వారిలో మార్పు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని రఘునాధపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ అన్నారు. ఖీఅరైవ్ అలైవ్ఖీ వంటి కార్యక్రమాల ద్వారా ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, సిగ్నల్ జంపింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వారికి ఈ కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని పోలీసులు సూచిస్తున్నారు.

## విద్యార్థులను సన్మానించిన సర్పంచ్,ఉప సర్పంచ్

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 18;**



అశ్వాపురం మండలం గొల్ల గూడెం గ్రామపంచాయతీ లో పంచాయితీ కార్యాలయం నందు ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ ఫలితాలను విడుదల చేసిన సందర్భంగా మొదటి సంవత్సర పరీక్ష పోటీల్లో,మచ్చ విగ్నేష్,రాసాల సంజన,గజ్జి రేవతి,దావా సింధు,పొడియం హారిక,మడకం కృష్ణవేణి అత్యున్నత ప్రతిభ కనబర్చి అత్యధిక మార్కులు సాధించిన సందర్భంగా విద్యార్థులకు సర్పంచ్ కొండ్రు సోమయ్య,ఉపసర్పంచ్ బొల్లినేని గణేష్ లు శాలువాతో ఘనంగా సత్కరించారు.రాబోయే రోజుల్లో విద్యలో మరియు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో గొల్లగూడెం పంచాయితీ కార్యదర్శి శ్రావల్య,వార్డు సభ్యులు కుంజా శ్రీను,రాసాల పుష్ప,బొబ్బల రామ,గొల్లగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి...

## - రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాధ్యతగా వ్యవహరించాలి

## - కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ

కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాధ్యతగా వ్యవహరించాలని కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ అన్నారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరైవ్అలైవ్ అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు శనివారం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వాహనదారులకు వినూత్నంగా అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగూడెం తిరిగి టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి



ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ పాల్గొన్నారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి నిర్వహిస్తున్న అరైవ్అలైవ్ ప్రోగ్రాంలో వాహనదారులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని త్రీ టౌన్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రకృతి వైపరీత్యాలలో మరణించే వారి కంటే రోడ్డు ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడంలో ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరారు. హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం వలన ప్రాణాలను కోల్పోకుండా ప్రమాదాల నుండి బయటపడవచ్చని సూచించారు. ప్రజల భద్రత, శ్రేయస్సు కోసమే పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి బాధ్యతగల పౌరులుగా మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# కేసుల వేగవంతమైన విచారణకు ప్రాధాన్యత ఇవ్వాలి...

## - భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



కేసుల వేగవంతమైన విచారణకు ప్రాధాన్యత ఇవ్వాలని,చార్జ్ షీట్లు సమయానికి దాఖలు చేయాలని,సాక్షుల సమన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్,హేమచంద్రపురం లో శనివారం ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ (పిఆర్సి) సమావేశం నిర్వహించబడింది. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల నుండి స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు,కోర్టు డ్యూటీ ఆఫీసర్లు,కోర్టు లైజన్ ఆఫీసర్లు, ప్రాసిక్యూషన్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో గడిచిన ఫిబ్రవరి మరియు మార్చి నెలల్లో కోర్టుల్లో విచారణకు వచ్చిన కేసులపై సమగ్రంగా సమీక్ష నిర్వహించబడింది. ముఖ్యంగా కన్విక్షన్, అక్విటల్ కేసుల పురోగతిని విశ్లేషిస్తూ,కేసుల దర్యాప్తులో ఉన్న లోపాలు,సవాళ్లు, మెరుగుదలకు అవసరమైన అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కోర్టు విచారణల్లో ఆలస్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా దర్యాప్తు ప్రక్రియలో టెక్నికల్ ఎవిడెన్స్ సేకరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, సైంటిఫిక్, డిజిటల్ ఆధారాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. కేసుల నాణ్యతను మెరుగుపరచడం ద్వారా కన్విక్షన్ రేటును పెంచాలని దిశానిర్దేశం చేశారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు పోలీస్, ప్రాసిక్యూషన్ విభాగాల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయలక్ష్మి కూడా దర్యాప్తు అధికారులకు కేసుల నిర్వహణ, సాక్ష్యాల సమర్పణ, కోర్టు విచారణలో పాటించాల్సిన ముఖ్య అంశాలపై విలువైన సూచనలు చేశారు. మొత్తం మీద, ఈ సమావేశం ద్వారా కేసుల దర్యాప్తు, న్యాయపరమైన ప్రక్రియలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు స్పష్టమైన మార్గదర్శకాలు పొందారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి...

## - జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

కొత్తగూడెం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

యాసంగి 202526 ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కార్యాలయంలో శనివారం రైస్ మిల్లర్లు, ఎఫ్సీఐ అధికారులు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, అప్రమత్తతతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సుమారు 83,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు నాణ్యత ప్రమాణాల ప్రకారం పరిశీలించి, అర్హమైన ధాన్యానికి మాత్రమే కొనుగోలు పత్రాలు, టోకెన్లు జారీ చేయాలని సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్లు రైతులు తెస్తున్న పీఆర్126 వరి రకం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ రకంలో పిన్‌పాయింట్ డ్యామేజ్ సమస్య కారణంగా ఎఫ్‌సీఐ వద్ద బియ్యం ఆమోదం పొందడంలో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు తెలియజేశారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని ఎఫ్‌సీఐ వద్ద బియ్యం సజావుగా ఆమోదం పొందేలా



చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న సంస్థలు రైతులకు తగిన సౌకర్యాలు కల్పించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులు ఉన్న నేపథ్యంలో రైతులు ఎండల సమయంలో కేంద్రాలకు రాకుండా, వాతావరణం చల్లబడిన తర్వాత ధాన్యాన్ని తీసుకురావాలని అవగాహన కల్పించాలని అన్నారు. రైస్ మిల్లర్లు తమ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతికి అవసరమైన హమాలీలు, గోదాం స్థలాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు వరి కొనుగోలు సిబ్బందికి శిక్షణ అందించి, సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ విద్య చందన, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ. ప్రేమ్ కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి త్రినాధ్ బాబు, జిల్లా సహకార అధికారి రాజశేఖర్, ఎఫ్‌సీఐ అధికారులు వెంకట రమణ, పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణా తరగతులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

పాలిసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలబాలికలకు రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నాయని కళాశాల ప్రధానాచార్యులు బండి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 13వ తేదీన పాలిసెట్ ప్రవేశ పరీక్ష జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు పరీక్షకు సమగ్రంగా సిద్ధం కావడానికి ఈ శిక్షణా తరగతులు ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. అందువల్ల ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. శిక్షణా తరగతులు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.15 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. పూర్తి వివరాలకు 7989103692 నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

## - వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖ అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు సంబంధించి పారిశుధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్యా విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని సూచించారు. వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి వసతులపై చర్చించాలని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు జిల్లాలో సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుద్ధం, మరమ్మత్తు పనులు చేపడతామని, విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, తల్లిదండ్రులఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడంతో పాటు వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తామని తెలిపారు. రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ... జనగణన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు



జిల్లాలో తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వయంగా ఆన్‌లైన్ నమోదు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) చేసుకునే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడనున్నందున అవసరమైన సాంకేతిక సదుపాయాలు కల్పించి, ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, డీ. సిపిఓ సంజీవరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రవీంద్రనాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఐదున్నర ఎకరాల్లో మహాప్రస్థానం నిర్మాణం

**- అఖిలపక్ష భేటీలో అభిప్రాయాలు వెల్లడి**

**- మున్సిపల్ తీర్మానంతో నిర్మాణ సంస్థకు త్వరలో అనుమతి**

**మధిర ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మధిర పట్టణంలో ఆధునిక హంగులు ప్రకృతి రమణీయ ఆహ్లాదకరమైన వాతావరణంలో మహాప్రస్థానం నిర్మాణానికి అఖిలపక్షం సానుకూలంగా స్పందించింది. కొద్దిరోజుల క్రితం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ఫీనిక్స్ హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో నిర్మాణం చేపట్టిన మహాప్రస్థానం తరహాలో మధిర పట్టణంలోని ప్రస్తుత హిందూ స్మశాన వాటిక స్థలంలో నిర్మాణం చేసేందుకు ఒప్పించడం జరిగింది. ఈ సంస్థకు కేవలం భూమిని మాత్రం అప్పగించడం ద్వారా పూర్తి నిర్మాణ పనులు సంస్థనే చేపట్టడం అనంతరం నిర్వహణ బాధ్యతలను కూడా అప్పగించడం జరుగుతుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధుల వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వివరించిన సంగతి తెలిసిందే. అయితే హిందూ స్మశాన వాటిక మూడు ఎకరాల లో ఉండగా మరో రెండున్నర ఎకరాలు ఖాళీ స్థలం ఉంది. ప్రస్తుతం మహాప్రస్థానం నిర్మాణానికి అవసరమైన 5.20 ఎకరాల భూమికి సంబంధించి ప్రస్తుత హిందూ స్మశాన వాటిక స్థలాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. దీనిపై మధిర ప్రజలు అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు అన్ని వర్గాల నుండి అభిప్రాయ సేకరణ చేసిన అనంతరం మున్సిపాలిటీ ద్వారా నిర్మాణ సంస్థకు సలకేటాయింపు చేస్తూ అనుమతిని ఇవ్వాల్సిన అవసరం ఉందని వెల్లడించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక రిక్రియేషన్ క్లబ్ లో అభిప్రాయ సేకరణ నిమిత్తం అఖిలపక్ష ప్రజాసంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.



**- సమాధులకు గౌరవ స్థానం**

అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ తెలుగుదేశం సిపిఎం సిపిఐ బిజెపి లతోపాటు వర్తక వ్యాపార వర్గాలకు చెందిన ప్రముఖులు విశ్రాంత ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రస్తుతం హిందూ స్మశాన వాటికలో ఉన్న సుమారు 150 కి పైగా సమాధులను తొలగించి వాటి శిలాఫలకాలను క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసి మొక్కలు నాటాలని నిర్ణయించారు. హిందూ సంప్రదాయాల మేరకు పూర్వీకుల జ్ఞాపకాలుగా ఉన్న సమాధులకు సముచిత గౌరవం ఇవ్వడం జరుగుతుందని అధికారులు వెల్లడించారు. అఖిలపక్ష అభిప్రాయ సేకరణ నివేదికను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు అందజేసి వారి ద్వారా నిర్మాణ సంస్థకు తెలియజేయునట్లు చైర్పర్సన్ కమిషనర్ లు వెల్లడించారు. ఈ అఖిల పక్ష సమావేశంలో వైస్ చైర్మన్ కోన ధనికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మిర్యాలరమణగుప్తా విజయకుమార్ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సిపిఎం నాయకులు శ్నీలనర్సింహారావు మంద సైదులు పడకంటి మురళి బిజెపిబాధ్యులు రాంశెట్టి నాగేశ్వరరావు సుమంత్, పట్టణ ప్రముఖులు కరివేద వెంకటేశ్వరరావు పుల్ల ఖండంచంద్రశేఖర రావు గొండెల ముత్తయ్య, మున్సిపల్ పాలకవర్గం పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.




# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:**



రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని సహకార పరపతి సంఘం కార్యాలయంలో శనివారం వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనేక అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. ఆర్థిక సమస్యలను అధిగమిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. రైతులు పండించిన సన్నరకం వరి ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూ అదనంగా 500 రూపాయలు బోనస్ ను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇస్తుందన్నారు. రైతులకు రెండు లక్షల లోపు రైతు రుణమాఫీని చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనిని అన్నారు. మరికొందరు రైతులకు రైతు రుణమాఫీ జరగాల్సి ఉందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ లబ్ధిదారులకు ప్రోత్సాహంగా 5 లక్షల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. పోడు భూములకు పట్టాలిచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ హయాంలోని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డికే దక్కిందన్నారు. సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా మండల పరిధిలోని అన్ని చెరువులకు నీటిని తరలించి, సాగు నీటి కష్టాలను తీరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా వైరా నియోజకవర్గ కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, కెసిఆర్ చేసిన అప్పులకు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డీ కడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆదరణతో తాను ఎమ్మెల్యేగా గెలిచానని నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, ఎంపీఓ తులసీరామ్, వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, పంచాయతీ సర్పంచులు సంగం లక్ష్మీ ్మ కుమారి, కొర్సా రమేష్, బానోతు మంగులాల్, భూక్యా చంద్రబాబు, ప్రసాద్, బాదావత్ రాంబాబు, బానోతు సుమలత, లకావత్ రెడ్డి, జ్యోతి, సువార్త, సునీత, బోడా దుర్గా భీమారావు, బానోత్ కృష్ణ, నాయకులు రామిశెట్టి రాంబాబు, రోకటి రమేష్, లేళ్ల గోపాలరెడ్డి, వేల్పుల నరసింహారావు, ఉసికల వెంకటేశ్వర్లు, హలావత్ రఘు, అమృనాయక్, లకావత్ లచ్చు, ఆర్ కె నాయుడు, మల్లెల నాగేశ్వరావు, సపావట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కోసం ఏర్పాటు చేసిన బోరు వద్ద దాహం తీర్చుకుంటున్న తాసిల్దార్

**బోనకల్, ప్రభాతవార్త:** దాతల సహకారంతో అన్నదాతల కోసం తాగునీటి బోరు ఏర్పాటు. అభినందించిన తహసిల్దార్ రమాదేవిమండల కేంద్రం నుండి ఆరు కిలోమీటర్ల దూరంలో గల ఆళ్లపాడు గ్రామ ప్రధాన రహదారిలో తాగునీటి కోసం అన్నదాతలు ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన ఆ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త టిడిపి నేత మరీదు బరకయ్య కృషితో బోరు ఏర్పాటు చేశారు కాగా శనివారం అదే దారిలో మోటమర్రి వెళ్లి వస్తు బోనకల్ తహసిల్దార్ మద్దెల రమాదేవి ఆ బోరు వద్ద ఆగి దాహార్తిని తీర్చుకున్నారు అక్కడే ఉన్న బరకయ్య బోరు ఏర్పాటు గురించి ఆమెకు వివరించగా బోరు ఏర్పాటుకు సహకరించిన దాతలను బరకయ్యను అభినందించారుప్రధానంగా ఆ ప్రాంతంలో రైతులకు రైతు కూలీలకు వేసవికాలం సమయములో బాటసారులకు సైతం దప్పిక తీర్చుకునేందుకు బోరు ఏర్పాటు చేయాలని గత కొన్నేళ్లుగా ఆ ప్రాంత అన్నదాతల కోరుతున్నారు బోరు వేసేందుకు నడుం కట్టిన వరకయ్య తొలుత బోర్ వేసేందుకు పారా గంగాధర్ రావుకు చెందిన పొలంలో బోరు ఏర్పాటుకు స్థలము ఇవ్వాలని కోరగా ఆయన స్థలం కేటాయించారు. ఆ తరువాత బోనకల్ ఎస్సై వదిలి వెంకన్న పీసీసీ మెంబర్ పైడిపల్లి కిషోర్



కుమార్ ఆత్మ కమిటీ చైర్మన్ రాయనపేట సర్పంచ్ కర్నాటి రామకోటేశ్వరరావు బోనకల్ కు చెందిన పాస్టర్ ఎర్నెస్ట్ పాల్ తదితరుల సహకారంతో బోరు ఏర్పాటు చేశారు దీంతో ఆ ప్రాంత రైతుల్లో తమ దాహార్తి బాధ తప్పిందని సంతోషం వెలుబుచ్చుతున్నారు ప్రధానంగా ఆ ప్రాంతంలో రైతులు తమ పొలాలకు పురుగుమందులు పిచికారి చేయాలన్న పొలాలలో పనిచేసేందుకు కూలీలను తీసుకొచ్చినప్పుడు తాగునీటి సమస్య తీవ్రంగా తయారైంది పరిసరాల్లో తాగునీరు అందుబాటులో లేకపోవడంతో ట్రాక్టర్లు ఆటోల్లో తాగునీరు తీసుకొని రావలసి వస్తుంది రైతుల కోరిక మేరకు బరకయ్య దాతలను సమీకరించి వారి ద్వారా బోరు ఏర్పాటు చేసి రైతులకు మేలు చేసినందుకు తాసిల్దార్ రమాదేవి అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**

మండలంలోని 36 గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో మంజూరైన 737 గృహాలను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉంచాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బొగ్గ నారాయణ ఆదేశించారు. గ్రామపంచాయతీ స్థాయిలో






సర్పంచులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి నిర్ణీత గడువులో ఇండ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న స్వయం సహాయక సంఘాల ఫెడరేషన్ భవనాలను కూడా నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈఈలు రమేష్, పుష్పలత, మీరాభి, ఏపీఎం శ్రీనివాసరావు, ఏఈఈ (పీఆర్) చెన్నకేశవరావు, ఎంపీఓ, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# వేసవి వేడిని తట్టుకునేందుకు పాల్వంచలో చలివేంద్రాలు ఏర్పాటు

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**

వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ పట్టణంలో పలు ముఖ్య కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. పాల్వంచ మునిసిపల్ కార్యాలయం ముందు, కేటీపీస్ రోడ్డులో అంబేద్కర్ సెంటర్, దమ్మపేట సెంటర్, బస్టాండ్ సమీపంలో చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ ఎం. గణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ




సందర్భంగా డిప్యూటీ మేయర్ లలిత కుమారి, ఆయా డివిజన్ కార్పొరేటర్లు ఎ. సాయిబాబా, అన్నపూర్ణ, వి. భవిత, నామ కీర్తి, జి.వి.ఆర్, వీసంశెట్టి విశ్వం, రావి రాంబాబు, కనుకుంట్ల శ్రీను, డి. నరేష్ పాల్గొన్నారు. పట్టణ ప్రముఖులు, ఏఈ రాము కూడా హాజరయ్యారు. వేసవి కాలంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మునిసిపల్ అధికారులు తెలిపారు.

# "భీమా" ఆధ్వర్యంలో "పువ్వాడ" జన్మదిన వేడుకలు

**- నేడు అన్నదాన కార్యక్రమం...**

**కొత్తగూడెం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఆదివారం బీఆర్ఎస్ నాయకుడు భీమా శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో కేక్ కటింగ్ తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఎక్కడ ఎలాంటి లోట్లు పాట్లు జరగకుండా చూడాలని కార్యకర్తలను ఆదేశించారు. ఈ కార్యక్రమం అనంతరం ఖమ్మంలో జరిగే మాజీ మంత్రి హరీష్ రావు సభకు తరలి వెళ్లనున్నట్లు చెప్పారు. పువ్వాడ జన్మదిన వేడుకల్లో పట్టణ ప్రజలు,


కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న భీమా శ్రీధర్

అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వార్త కథనానికి స్పందించిన విద్యాశాఖ...

**- పాఠశాల ప్రాంగణంలో డ్వాక్రా భవనం నిర్మాణం నిలిపివేత**
**- గ్రామస్థుల ఫిర్యాదులతో అధికారుల జోక్యం**
**- ఆటస్థలం రక్షణకు తాత్కాలిక ఊరటనిచ్చిన నిర్ణయం**
**- పూర్తి నివేదిక వరకు పనులకు బ్రేక్**

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 18 (ప్రభాతవార్త):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాత సూరారం గ్రామంలోని పాఠశాల ప్రాంగణంలో కొనసాగుతున్న డ్వాక్రా భవనం నిర్మాణ పనులను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. గ్రామస్థులు,తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.గ్రామస్థుల ఆరోపణల ప్రకారం,గ్రామ సభ నిర్వహించకుండా,అవసరమైన అనుమతులు పొందకుండానే పాఠశాల స్థలంలో నిర్మాణ పనులు ప్రారంభించడంతో వివాదం నెలకొంది. ముఖ్యంగా విద్యార్థుల ఆటస్థలం తగ్గిపోవడం,భద్రత సమస్యలు తలెత్తే అవకాశంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో సంబంధిత శాఖలు స్పందించి నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేయించారు. అనుమతులు,చట్టబద్ధత అంశాలపై పూర్తి స్థాయి విచారణ అనంతరం మాత్రమే తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఇదిలా ఉండగా,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూడా అనుమతులు లేకుండా నిర్మాణం చేయరాదని ముందుగానే స్పష్టం చేసిన విషయం గ్రామస్థులు గుర్తుచేస్తున్నారు.ప్రస్తుతం పనులు నిలిపివేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊరట వ్యక్తం చేస్తున్నారు.మండల విద్యా అధికారి శ్రీరామమూర్తి మాట్లాడుతూ, స్కూల్


వార్త
పాఠశాల ప్రాంగణంలో డ్వాక్రా భవనం నిర్మాణంపై వివాదం

ప్రాంగణంలో డ్వాక్రా గ్రూప్‌కు సంబంధించిన భవన నిర్మాణంపై తాత్కాలిక నివేదిక స్వీకరించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ సర్పంచ్, సెక్రటరీ కలిసి ఈ స్థలంలో నిర్మాణం నిలిపివేయాలని తీర్మానం చేసి నివేదిక అందజేశారని చెప్పారు.పూర్తి వివరాలతో నివేదికను పై అధికారులకు సమర్పిస్తామని ఆయన వెల్లడించారు.

## లోవాల్టేజ్ సమస్యల పరిష్కారానికి అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

**పాల్వంచ టౌన్ ,ఏప్రిల్ 18,ప్రభాతవార్త :**
పాల్వంచ మండలంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రైతులు ఎదుర్కొంటున్న లో వాల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ కీలక చర్యలు చేపట్టింది.జగన్నాధపురం సబ్‌స్టేషన్‌లో అదనంగా 3.15 ఎంవిఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.అలాగే నాగారం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు కూడా లో వాల్టేజ్ సమస్య నివారణ కోసం మరో 3.15 ఎంవిఎ సామర్థ్యంతో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఏర్పాట్లతో రైతులకు సరిపడ విద్యుత్ వోల్టేజ్ అందడంతో పాటు సాగు పనులు సాఫీగా సాగుతాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. మహేందర్,ఎంఆర్టీ డీఈ వెంకటేశ్వర్లు,ఆపరేషన్ డీఈ నాదయ్య, పాల్వంచ ఏడీఈ



హుస్సేన్,ఎంఆర్టీ ఏడీఈ రాంబాబు, ఏఈ రవీందర్ పాల్గొన్నారు.

## 12వ వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి

**- కేంద్ర మంత్రికి ఏబీకేఎంఎస్-బీఎంఎస్ లేఖ**

**కొత్తగూడెం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**
సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్–బీఎంఎస్) ఆధ్వర్యంలో శనివారం కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్ షాప్ వద్ద గేట్ మీటింగ్ నిర్వహించబడింది. 12వ వేతన సవరణ కమిటీ (జేబీసీసీఐ)ను వెంటనే ఏర్పాటు చేసి నోటిఫికేషన్ జారీ చేయాలని ఈ సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ్ నాయక్ మాట్లాడుతూ... 11వ వేతన కమిటీ కాలపరిమితి జూన్ 30 తో ముగియనుందని, జులై నుండి 12వ వేతన సవరణ నూతన కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్), రాజకీయాలకు అతీతంగా కార్మిక హక్కుల కోసం పోరాడుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కి 12వ వేతన కమిటీ ఏర్పాటు విషయమై లేఖను పంపినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా వారం రోజులపాటు బొగ్గు గనుల ప్రాంతాల్లో గేట్ మీటింగ్‌లు నిర్వహిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.అంతేకాదు సింగరేణి సంస్థలో ఉత్పత్తి తగ్గడానికి, కొత్త గనులు రాకపోవడానికి కొన్ని కార్మిక సంఘాల వైఖరి కారణమైందని విమర్శించారు. గతంలో బొగ్గు గనుల వేలంలో పాల్గొనకుండా రాజకీయ కారణాలతో తీసుకున్న నిర్ణయాలు సింగరేణికి నష్టాన్ని కలిగించాయని పేర్కొన్నారు. బొగ్గు గనుల వేలం ద్వారా కొత్త



గనులు పొందడమే సంస్థకు లాభసాటిగా ఉంటుందని బీఎంఎస్ 2020 నుంచే స్పష్టంగా చెబుతూ వస్తోందని గుర్తు చేశారు. అదేవిధంగా సింగరేణికి రావలసిన సుమారు రూ. 53,000 కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్కో, జెన్‌కో నుంచి వసూలు చేయడంలో కొన్ని సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని తీవ్రంగా విమర్శించారు. కార్మిక సమస్యలపై రెండు సంవత్సరాలుగా స్పందన లేకుండా ఉన్న ఏఐటీయూసీ గుర్తింపు సంఘము ఇప్పుడు కొత్తగా ఆందోళనల పేరుతో కార్మికులను మళ్లీ తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు బి. రాంసింగ్, ఆఫీస్ కార్యదర్శి మారేపల్లి శ్రీనివాస్, కార్పొరేట్ ఏరియా జాయింట్ సెక్రటరీ బి. భీమా, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వీర కుమార్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంగం చందర్, జాయింట్ సెక్రటరీ అల్లి ప్రకాష్, రాజమౌళి, ఇంపనూరి నాగేశ్వరరావు (డిప్యూటీ జనరల్ సెక్రటరీ), సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్‌కు చెందిన రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## అధికారుల నిర్లక్ష్యంతోనే ఇబ్బందులు...

**- ఆగమవుతున్న సింగరేణి సూపర్ బజార్లు**
**- నెల నుండి సరుకులు లేక ఇబ్బంది పడుతున్న సింగరేణి కార్మికులు**

**కొత్తగూడెం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**





1974 సంవత్సరమునకు పూర్వం ఉన్న సింగరేణి కాలరీస్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్ ను నాటి సి ఎండీ బి.ఎన్.రామన్ సెంట్రల్ స్టోర్స్ లో సభ్యులుగా ఉన్న ఆయన సింగరేణి కార్మికులకు అన్ని వస్తువులు ఒకే చోట లభించాలని సదుద్దేశ్యంతో సూపర్ బజార్ గా మార్చి నిత్యావసర వస్తువులు, మందులు, దుస్తులు, స్కూటర్లు వైన్ షాపులను విదేశీ వస్తువులను కార్మికులకు అందించే విధంగా రూపాంతరం చేసారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు నడుస్తున్న సింగరేణి సూపర్ బజార్లు కొంత మంది అధికారుల నిరక్ష ్యల్ల కారణంగా మూసివేసే పరిస్థితికి మారాయని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ ఆరోపించారు. అన్ని ఏరియాల లో ఉన్న అలాంటి సూపర్ బజార్లు నేడు కనుమరుగై 26 కౌంటర్ల నుండి 9 కౌంటర్లకు కుదించ బడ్డాయని అన్నారు. అదేవిధంగా అన్ని ఏరియాలలో 18 ఎల్.పై. గ్యాస్ కౌంటర్లు నడుస్తున్నాయని,గత నెల రోజులుగా సూపర్ బజార్ కౌంటర్లలో సరుకులు లేక వెలవెల బోతున్నాయని పేర్కొన్నారు. కార్మికులకు రూ.10 వేల వరకు క్రెడిట్ సౌకర్యం ఇస్తున్నా కానీ సరుకులు లేక కార్మికులు కొనుగోలు చేయలేక పోతున్నారని, కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెనుతిరిగి వెళ్లిపోతున్నారని,సూపర్ బజార్లకు కావలసిన సరుకులను మరియు వస్తువులను హైదరాబాద్ లోని మెట్రో మాల్ నుండి కొనుగోళ్లు చేస్తున్నారు. వారికి నిర్ణీత సమయంలో డబ్బులు చెల్లించనందున వారు సరుకులను పంపడం నిలిపివేశారని అన్నారు.ఈ మెట్రో మాల్ వారు ఇతర కంపెనీ లు అయినట్టి గోద్రెజ్, ఐటీసీ మరియు హైదరాబాద్ లోని హోల్ సేల్ మార్కెట్ బేగం బజార్ ల కంటే కూడా అధిక మొత్తానికి సూపర్ బజార్లకు సరుకులను సప్లై చేస్తున్నారని. ఆ నిత్యవసర సరుకులు కూడా కొద్దీ కాలంలో కాలం చెల్లె వస్తువులను సప్లై చేస్తున్నారని. వాటిని ఈ మాలు వారు వెనక్కి కూడా తీసుకోరు. అధిక మార్జిన్ ఇచ్చే వారి వద్ద సరుకులు కొనకుండా మెట్రో వారి వద్ద సరుకులు కొనడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కాకుండా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరుకులు లేవని ప్రశ్నిస్తే కొనడానికి డబ్బులు లేవని సమాధానం చెబుతున్నారని. సూపర్ బజార్లను పర్యవేక్షించడానికి సింగరేణి కాలరీస్ కంపెనీ ఎండీ గా ఒక జనరల్ మేనేజర్ స్థాయి అధికారిని అదే విధంగా ఒక ఫైనాన్స్ మేనేజర్ ని, ముగ్గురు పర్సనల్ మేనేజర్ అధికారులని లక్షలాది రూపాయల జీతాలు, సౌకర్యాలు కల్పించి నియమించింది అయినా కానీ సూపర్ బజార్ల మీద పర్యవేక్షణ జరపకుండా సూపర్ బజార్లను అభివృద్ధి చేయకుండా నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారు. కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి సంపాదించిన డబ్బుతో పెట్టుబడి పెట్టి నడుపుతున్న ఈ సూపర్ బజార్లను అధికారులు నిరక్ష ్యల్ల చేస్తూ తమ పదవి కాలాన్ని పూర్తి చేసుకొని వీటిని కనుమరుగయ్యేలా చేయడం అతి దారుణవిషయమని సింగరేణి సూపర్ బజార్ అధికారుల పనితీరును ప్రశ్నించారు. ఇకనైనా సింగరేణి యాజమాన్యం సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీకి ఇస్తున్న బడ్జెట్ సపోర్ట్ తరహాలో సింగరేణి సూపర్ బజార్ల కు కూడా ఇచ్చి సూపర్ బజార్ల అభివృద్ధికి పాటుపడీ కార్మికుల అవసరాలను తీర్చాలని, అదేవిదంగా సూపర్ బజార్లను నిరక్ష ్యల్ల చేస్తూ సరైన పాలన చేయని అధికారుల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# మానవత్వం చాటుకున్న డాక్టర్ కేసగాని

- ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచిన డీసీఎచ్ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్
- ఫిట్స్‌తో కుప్పకూలిన బాధితుడిని తన వాహనంలో ఆసుపత్రికి
- కలెక్టర్ సూచనలు మాకు ఆదర్శం డాక్టర్ రాజశేఖర్ గౌడ్..



**ఖమ్మం వైద్య విభాగం,ఏప్రిల్ 18(ప్రభాతవార్త):** రోడ్డు భద్రత బాధ్యత ప్రతి ఒక్కరిదని, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులను ఆ సమయం (గోల్డెన్ అవర్ )లో ఆసుపత్రికి తరలించాని శుక్రవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చెప్పిన సూచనలను అక్షరాల నిలబెట్టారు డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్. శనివారం స్థానిక నరసింహ స్వామి దేవాలయం సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫిట్స్ కారణంగా అకస్మాత్తుగా కిందపడిపోవడంతో అదే సమయంలో ఆ రోడ్డు మార్గంలో వెళ్తున్న జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయ అధికారి (డి.సి.హెచ్.ఎస్ ) డాక్టర్ .కేసగాని రాజశేఖర్ గౌడ్ అతని పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు.తక్షణమే బాధితుడి వద్దకు చేరుకుని అతని రక్తపోటును పరీక్షి ంచి,పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆలస్యం చేయకుండా తన సొంత వాహనంలో బాధితుడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడి, బాధితుడికి తక్షణమే మెరుగైన వైద్య చికిత్స అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఈ ఘటనలో డాక్టర్ రాజశేఖర్ గౌడ్ చూపిన మానవతా దృక్పథం, సేవాభావం, సమయస్ఫూర్తి ని అక్కడి ప్రజల ప్రశంశించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ... అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా నిన్న గౌరవనీయ జిల్లా కలెక్టర్ అనుదీప్ ఇచ్చిన విలువైన సూచనలు మరియు మార్గదర్శకాల మాకు ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు.




# జేఎన్‌టీయూ పాలక మండలిలో కాటేపల్లికి చోటు గర్వకారణం

- ప్రియదర్శిని నవీన్ బాబుకి అభినందనల వెల్లువ

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**




ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబుకి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు జెఎన్ టి యు పాలకమండలి లో సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో నవీన్ బాబు మాట్లాడుతూ.. జె.ఎన్.టి.యూ హైదరాబాద్ పాలక మండలి సభ్యునిగా నన్ను నియమించినందుకు విశ్వవిద్యాలయ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, ఇది నా వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా, ప్రియదర్శిని విద్యా సంస్థల మొత్తం కుటుంబానికి, అలాగే ఖమ్మం జిల్లాకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. గత రెండున్నర దశాబ్దాలుగా విద్యారంగంలో సేవ చేయడం నా ధ్యేయంగా కొనసాగుతోంది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి, వారిని ఉన్నత స్థానాలకు చేర్చడం నా లక్ష్యం.˝కృషితో నాస్తి దుర్భిక్షం˝ అనే నమ్మకంతో ముందుకు సాగుతూ, విద్యాసంస్థల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని , ఈ కొత్త బాధ్యతను మరింత బాధ్యతగా స్వీకరించి, ఇంజనీరింగ్ విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు, విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యను రూపుదిద్దడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తాను.ఈ సందర్భంగా నాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ, మా సంస్థల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచిన ఈ సందర్భంగా మా ప్రియదర్శిని విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విద్యారంగంలో ఆయన చూపించిన అంకితభావం, దూరదృష్టి, నిరంతర కృషి ఫలితంగా ఈ గౌరవప్రదమైన బాధ్యత లభించడం చాలా సంతోషకరం. జె.ఎన్.టి.యూ హైదరాబాద్ పాలక మండలి సభ్యునిగా ఆయన సేవలు మరింత విస్తరించి, ఇంజనీరింగ్ విద్యా అభివృద్ధికి కీలకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ , హెచ్,ఓడిలు డాక్టర్ యం.వెంకటేశ్వరరావు, ఐ.నరసింహారావు, డి.రమేష్, డాక్టర్ పి. విజయలక్ష్మి, ఐ. అనిత, ఎన్. జయమ్మ, జి హరికృష్ణ, ఆర్ వి ఎన్ ఎస్ ప్రసాద్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, తమ హర్షం వ్యక్తం చేశారు.



# కాపులకు కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ సెక్రటరీ పదవులు

- కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శెట్టి, పొది

**ఖమ్మం అర్బన్, ఏప్రిల్18(ప్రభాతవార్త):** రాబోయే కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో మున్నూరు కాపులకు కార్పొరేషన్ అధికార పార్టీ సెక్రటరీ లుగా నియమించినందుకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు శెట్టి రంగారావు,రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం నాయకులు పొదిల రవి కుమార్ సంతోషాన్ని వ్యక్త పరుస్తూ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.శనివారం పొదిల రవి కుమార్ నివాసం లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం కార్పొరేషన్ సెక్రటరీ లుగా నియమితులైన సముద్రాల శ్రీనివాస్,కోనేటి నారాయణ,సంపటం నరసింహరావు,గంగిశెట్టి శ్రీనివాస్ , నాగిశెట్టి రాధాకృష్ణ,అర్వపల్లి శివ లకు నియమితులైన వారికి శాలువాల తో సన్మానించారు. ఈ సందర్భంగా పదవి పొందిన వారు రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో అన్ని డివిజనలను కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే విధంగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి , టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి , తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి,రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, రాష్ట్ర రెవిన్యూ శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి,ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డికి , రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కి,డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరికి ,రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మదూరి పూర్ణ , తిరుమలశెట్టి జయ ప్రకాష్,చౌడం నరసింహారావు,జీ వి వి ఎల్ నరసింహారావు,బొమ్మిశెట్టి రమేష్, వాకాటి రమేష్,హరికా నాయుడు,విప్లవ్ కుమార్ పటేల్, వెంకట్ నాయుడు,దొడ్డా రామారావు తదితరులు ఉన్నారు .



# చంద్రబాబు జన్మదిన వేడుకలను రేపు ఘనంగా నిర్వహించాలి

- ఖమ్మం జిల్లా టిడిపి శ్రేణులకు కేతినేని హరీష్ పిలుపు



**ఖమ్మం అర్బన్,ఏప్రిల్18(ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 20న జన్మదినం సందర్భంగా ఖమ్మం జిల్లా టిడిపి శ్రేణులకు వాడవాడలా ఘనంగా నిర్వహించాలని కేతినేని హరీష్ చంద్ర పిలుపునిచ్చారు. రేపు జిల్లా టిడిపి కార్యాలయంలో ఉదయం 10 గంటలకు భారీ కేక్ కటింగ్, స్వీట్లు పంపిణీ కార్యక్రమం అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ, కార్యాలయం వద్ద గల వృద్ధాశ్రమంలో అన్న వితరణ, కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును కావున టిడిపి అభిమానులు,కార్యకర్తలు, నాయకులు, సకాలంలో హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు.అలాగే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిన్న ఢిల్లీలో చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం అన్నారు.రేవంత్ రెడ్డి టిడిపి కార్యకర్తల బలంతోనే గద్దెనెక్కారు అది వారికి తెలుసు దానికి కారణం చంద్రబాబుపై కేటీఆర్ నోటి దురుసు మాటలే కారణం.మీరు ఇలానే మాట్లాడితే మీకు అలాంటి గతే పడుతుందని హెచ్చరించారు. వీరితోపాటు చుండూరు రాజరాజేశ్వరి, పెనుగొండ ఉపేందర్, చింతనిప్పు నాగేశ్వరరావు, కర్నాటి సీతారాములు, చల్లగుండ్ల రమేష్ తాళ్లూరు నారాయణ, పరిటాల నాగార్జున తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సంక్షేమం

- ఇందిరమ్మ చీరలు ఇంటింటికి పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ



**గాంధీచౌక్, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:** మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం 46వ డివిజన్ కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ.. స్థానిక నాయకులు ,అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ చీరలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారత మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని, అందులో భాగంగా మహిళలకు సంబంధించి ఉచిత బస్సు, ఫ్రీ కరెంట్ బిల్లు,రేషన్ కార్డులలో ఇతర పథకాలలో మహిళల పేర్లు ప్రధానంగా ఉండడం తద్వారా మహిళల పేర్లు మీద ప్రభుత్వ పథకాలను అందించడం చేస్తూ ప్రజా రంజకమైన పాలన కొనసాగిస్తుందని అన్నారు.ఖమ్మం నియోజకవర్గం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో మునుపెన్నడు లేని అభివృద్ధి జరుగుతుందని, వారి సహకారంతో డివిజన్లో అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తున్నామని తెలిపారు. మహిళలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ప్రజలలో విశేషణ ఆదరణ లభిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి నగర ఓబిసి అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్ నగర కార్యదర్శి దేవర వెంకన్న, నాయకులు దయ్యాల నాగేశ్వరరావు ఎమ్మే రామకృష్ణ గోనెల రవిశంకర్ కన్నం రమేష్ సెల్వం జ్ఞానేశ్వర్ నగర దీపికలు స్వప్న, ప్రియాంక, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లును వ్యతిరేకించినందుకు బిజెపి నిరసన

**- రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం**

**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా 33 శాతం బిల్లు ను ప్రతిపక్షాలు వ్యతిరేకించినందుకు గాను బిజెపి మండల అధ్యక్షుడు ధూళిపుడి శివప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూమహిళల అభ్యున్నతికి, సాధికారత కోసం 131 వ రాజ్యాంగ సవరణ తో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టగా కాంగ్రెస్ ఇండియ కూటమి నేతలు అందరూ కలిసి మహిళ రిజర్వేషన్ బిల్లును అడ్డుకొని బిల్ పాస్ కాకుండా ద్రోహం చేశారు అన్నారు.మహిళా సాధికారత పేరుతో వేదికలపై పెద్ద పెద్ద మాటలు మాట్లాడే కాంగ్రెస్ పార్టీ నాయకుల అసలు స్వరూపం పార్లమెంట్ సాక్షిగా బయటపడింది అన్నారు.మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే చారిత్రాత్మక బిల్లును వ్యతిరేకించడం కేవలం రాజకీయ నేరం మాత్రమే



కాకుండా దేశ మహిళల భవిష్యత్తుపై దాడి చేసినట్టే అని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గాంధీ కుటుంబంలోని రాహుల్ గాంధీ తల్లి అయిన సోనియా గాంధీ,తన సోదరి ప్రియాంక గాంధీ సైతం చారిత్రాత్మకమైన రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడం మహిళల సాధికారితపై వాళ్ళకున్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఈ వైఖరి మార్చుకొని మహిళల సాధికారత కోసం వెంటనే మహిళా రిజర్వేషన్ బిల్లుపై మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారలకు కట్టుబడి ఉన్న బిజెపి పార్టీ మహిళలకు చట్టసభలో సముచిత స్థానం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తుంది స్పష్టం చేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి,జిల్లా నాయకులు రామచంద్ర రాజు,మండల ప్రధాన కార్యదర్శులు పొనగంటి రామకృష్ణ,పటేల్ వెంటకనారాయణ,పాటిబండ్ల శ్రీను ,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## విద్యే భవిష్యత్తుకు భరోసా

**- రామచంద్రాపురం సర్పంచ్ బూరెడ్డి స్వాతి**

**అశ్వాపురం ప్రభాతవార్త ఏప్రిల్ 18:**



రామచంద్రపురం గ్రామపంచాయతీ నందు ఇంటర్ మొదటి సంవత్సరం ఉత్తీర్ణత పొందిన విద్యార్థులను సర్పంచ్ బూరెడ్డి స్వాతి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో భవిష్యత్తుకు భరోసా విద్య మాత్రమే నని,విద్య ద్వారానే సామాజిక అభివృద్ధి సాధ్యమని,గ్రామ పంచాయతీలో విద్యలో రాణించే విద్యార్థులకు తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతంగా ఎదిగి గ్రామ పంచాయతీ పేరును ఎల్లలు దాటించాలన్నారు.ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను శాలువాల తో సన్మానించారు.ఆరోగ్యమే మహాభాగ్యము కాబట్టి విద్యార్థులకు వారి రోజువారి జీవితంలో ఉల్లాసంగా ఉండుట కొరకై యోగా మ్యాట్స్ లను బహూకరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ పక్వాడా కార్యక్రమం

**- అంగన్వాడి టీచర్ అమ్మతో సమానం**

**- మల్లెలమడుగు సర్పంచ్ మచ్చా నరసింహరావు**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఏప్రిల్ 18:**
మల్లెలమడుగు గ్రామపంచాయతీలో సర్పంచ్ మచ్చ నరసింహారావు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా సెక్టార్ పరిధిలో ఉన్నటువంటి గ్రామపంచాయతీలు రామచంద్రపురం, మల్లెలమడుగు,మొండికుంట, తుమ్మలచెరువు,నెల్లిపాక గ్రామ పంచాయతీలకు సంబంధించిన గర్భిణీల కు శ్రీమంతం కార్యక్రమం,పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం, అన్న ప్రసన్న వేడుక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి టీచర్ ఒక తల్లితో సమానం అని ఎందుకనగా ఉదయం లేచిన దగ్గర్నుంచి తల్లిదండ్రులు పిల్లల్ని ఎలా చూసుకుంటారు అలాగే అంగన్వాడీలకు పంపిన పిల్లల్ని కూడా తల్లిలాగా



పౌష్టికాహారం అందించి తల్లిలాగా ఆదరించడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు గర్భిణీలు బాలింతలు అంగన్వాడి టీచర్ ఇచ్చే పౌష్టికాహారం విధిగా స్వీకరించి ప్రతిరోజు క్రమం తప్పకుండా గుడ్డు పాలు తీసుకోవాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ధనలక్ష్మి, సఖి సంస్థ కోఆర్డినేటర్ రాజమణి, ఐసిడిఎస్ కోఆర్డినేటర్ శంకర్, పంచాయతీ కార్యదర్శి,జ్యోతి రెడ్డి అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సంత ఏర్పాటుకు సహకారం అందించాలి

- మణుగూరు ఏరియా జీఎంకు సర్పంచ్ మాధవరావు వినతి



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:** మణుగూరు మండలం సమితిసింగారం గ్రామంలో సంత ఏర్పాటుకు సహకారం అందించాలని కోరుతూ సర్పంచ్ కలబోయిన మాధవరావు శనివారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మణుగూరు బ్రాంచ్ ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు, జీవరత్నం, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఎం చారి, గుండ్ల వెంకటేశ్వర్లు, ఎస్ గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ఎండలు వడగాల్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఉపాధి హామీ పనులు ఉదయం 11 గంటలలోపు ముగించేలా చూడాలి
- ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాల్లో త్రాగు అందుబాటులో ఉంచాలి
- అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజల్లో అవగాహన కల్పించాలి
- అశ్వాపురం ఎంపిడిఓ ముత్యాలరావు

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 18;**



వేసవి కాలంలో తీవ్రంగా పెరుగుతున్న ఎండలు,వడగాల్పుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ముత్యాలరావు తెలిపారు.గ్రామపంచాయతీ కార్యాలయాలు ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి 24 గంటలు తాగు నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఉపాధి హామీ కార్మికులు ఉదయం 11 గంటల లోపు పనులు పూర్తి చేసుకుని, మిగిలిన పనులను సాయంత్రం 4 గంటల తర్వాత కొనసాగించవలసిందిగా తెలిపారు.పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో వడదెబ్బపై అవగాహన కల్పించేందుకు లౌడ్స్పీకర్లు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు.ముఖ్యంగా వృద్ధులు,గర్భిణీలు కార్మికులు మధ్యాహ్నం వేళల్లో ఎండలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అధిక జ్వరం, తల తిరగడం, గందరగోళం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సేవలు పొందాలని సూచించారు.దేవాలయాలు, పాఠశాలలు వంటి ప్రజా భవనాలను తాత్కాలిక నీడ కేంద్రాలుగా వినియోగించుకోవాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు మరియు ఆశా వర్కర్ల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని కోరారు.మూగ జీవులు,పశువుల రక్షణ కోసం గ్రామాల్లో నీడ, నీటి సౌకర్యాలు కల్పించాలని, నీటితొట్లు పునరుద్ధరించి శుభ్రమైన నీటిని నింపాలని సూచించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంతో పని చేసి ప్రజల్లో అవగాహన పెంచి వడదెబ్బ నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య క్షమాపణ చెప్పాలి

- తెలంగాణ ఆత్మగౌరవాన్ని పార్లమెంట్ సాక్షిగా అవమానించిన బీజేపీ
- తెలంగాణను అవమానిస్తే ప్రతిఘటన తప్పదు
- తెలంగాణా ఎంపీలు మౌనంగా ఉండటం సిగ్గుచేటు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సభ్యులు ఈనవల్లి పవన్ సాయి

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చుతూ అవమానకర వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు ఈనపల్లి పవన్ సాయి డిమాండ్ చేశారు. శనివారం ఒక ప్రకటనలో పవన్ సాయి మాట్లాడుతూ దశాబ్దాల పాటు సాగిన ప్రజాస్వామ్య పోరాటం, వేలాది మంది అమరవీరులు త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. ఎవరి దయతో కాదు, వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, కళాకారులు, గిరిజనులు, సబ్బండ వర్గాలు చేసిన పోరాటాలతో, బలిదానాలతో తెలంగాణా ను సాధించుకున్నామన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో అనేకమంది అమరుల త్యాగాలు ఈ నేల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయిని అలాంటి పవిత్ర పోరాటాన్ని భారత్ పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత అవివేకమన్నారు. అయన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణ పోరాట చరిత్ర తెలియకుండా మాట్లాడిన ఎంపీ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ లో తెలంగాణాపై ఇలాంటి వ్యాఖ్యలు వచ్చినప్పటికీ, తెలంగాణకు చెందిన ఎంపీలు మౌనంగా ఉండడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. తెలంగాణ అంటే త్యాగం, తెలంగాణ అంటే పోరాటం, తెలంగాణ అంటే స్వాభిమానానికి ప్రతీకని ఆ స్వాభిమానాన్ని కాపాడుకోవడానికి తెలంగాణ సమాజం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. బీజేపీ నాయకులు వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని రాష్ట్ర గౌరవాన్ని కాపాడే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, అలాంటి సమయంలో మౌనం అనేది తెలంగాణ ప్రజల భావోద్వేగాలను అవమానించడమేనన్నారు. బీజేపీ పార్టీ నాయకులు తెలంగాణాపై వ్యతిరేక భావజాలాన్ని వ్యక్తం చేస్తూ తేజస్వి సూర్య వ్యాఖ్యల పై బీజేపీ పార్టీ కూడా స్పష్టమైన వైఖరి ప్రకటించి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఆపదలో ఆపద్బాంధవుడు

**- రక్తదానం చేసిన గద్దల అరవింద్**

**అశ్వాపురం,ప్రభాతవార్త,ఏప్రిల్ 18:**



తుమ్మల చెరువు గ్రామానికి చెందిన సోందే నాగరాజు ఐటీవల మేడారం వెళ్తూ కాటాపురం వద్ద ఆటో ప్రమాదం జరగటంతో భద్రాచలంలోని ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. అత్యవసర చికిత్స నేపథ్యంలో ఎ పాజిటివ్ రక్తం అవసరమై ఉండగా సామాజిక మాధ్యమాల్లో వారి కుటుంబ సభ్యులు దాతలను కోరగా స్పందించిన గద్దల అరవింద్ తక్షణమే వెళ్లి అవసరం మేరకు రక్తాన్ని అందించాడు. ఆపదలో ఆపద్బాంధవుడిగా రక్తదానం చేసిన గద్దల అరవింద్ ను గ్రామస్తులు ప్రముఖులు అభినందించారు.

# జగన్నాధపురం జీపీకి ఎన్ఎంఎంఎస్‌లో 100 శాతం హాజరు

## - ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్‌కు సన్మానం

**పాల్వంచ టౌన్ ,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:**
పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం అమలులో విశేష పురోగతి నమోదైంది.కూలీలకు పనులు కల్పించడం మరియు ఎన్ఎంఎంఎస్ ద్వారా హాజరు నమోదులో 100 లక్ష్యాన్ని సాధించారు.ఎంపీడీవో సత్యనారాయణ సలహా సూచనలు,అలాగే ఈసీ పుల్లయ్య,టీఏ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో హాజరు నమోదు,పనుల కల్పన సమర్థంగా నిర్వహించబడింది.ఈ కృషిలో కీలక పాత్ర పోషించిన



ఫీల్డ్ అసిస్టెంట్ మలోత్ శంకర్‌ను జిల్లా స్థాయిలో ఎంపిక చేసి అవార్డు అందజేశారు.జగన్నాధపురం గ్రామపంచాయతీ ఈ విజయంతో జిల్లాలో ఆదర్శంగా నిలిచింది.

# వ్యాపారస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

## - కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**
కొత్తగూడెం పట్టణంలోని వ్యాపారస్తులు కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ సూచించారు. శనివారం తన కార్యాలయంలో కొత్తగూడెంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, బంగారు ఆభరణాల షాపులు, కిరాణా వ్యాపారస్తుల సంఘం ప్రతినిధులతో పాటు వివిధ షాపుల యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. కచ్చితంగా ప్రతి ఒక్కరు తమ షాపులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. నెల రోజులకు సరిపడా బ్యాక్అప్ ఉంచాలని, రెండు కెమెరాలు మెయిన్ రోడ్డు వైపు ఏర్పాటు



చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐ కరుణాకర్ ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులు ప్రారంభం...

**రుద్రంపూర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**
మండలంలోని రుద్రంపూర్ గ్రామపంచాయతీ తిలక్ నగర్ ఏరియా కుంట వద్ద ఉపాధి హామీ పనులను సర్పంచ్ బానోత్ కేస్లీ ప్రారంభించారు. అనంతరం కూలీలతో మాట్లాడారు. ఉప సర్పంచ్ తోట సంతోష్ కుమార్, వార్డ్ మెంబర్స్, సెక్రెటరీ బి నరేందర్, అనిల్, ఉపాధి హామీ పని కూలీలు పాల్గొన్నారు.



# మున్నూరుకాపుల జనాభాను తగ్గించడం, రాజకీయంగా, సామాజికంగా అణచివేసే కుట్రే

## - ఈ తీరును తీవ్రంగా ఖండించిన మున్నూరు కాపు ఎంపీలు, సీనియర్ నేతలు, ప్రముఖులు

## - రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మున్నూరుకాపు కుల గణన పూర్తి తప్పుల తడక అని ఆగ్రహం

## - కుల జనాభాను తగ్గించిన కుట్రలపై మున్నూరు కాపులు పోరాడాలని పిలుపు

## - కోకాపేటలో భవన నిర్మాణాన్ని వేగవంతం చేద్దాం..

## - మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుందామని నిర్ణయం

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,ఏప్రిల్ 18:**
మున్నూరు కాపులను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అణచివేసేందుకు ప్రభుత్వ స్థాయిలోనే కుట్రలు ప్రారంభమయ్యాయని, వీటిని తక్షణమే తిప్పికొట్టకపోతే కుల సమాజ ఉనికికే ప్రమాదం అని అన్ని పార్టీల మున్నూరుకాపు నేతలు స్పష్టం చేశారు.తమ హక్కులను కాపాడుకునేందుకు, తమ మీద జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనేందుకు,పార్టీలు భావజాలాలకు అతీతంగా, తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సమాజమంతా ఐక్యం కావలసిన అత్యవసర పరిస్థితి తలెత్తిందని..రాజకీయంగా, సామాజికంగా అణచివేయడానికి,ఆధిపత్య పాలక వర్గాలనుండి, మున్నూరుకాపుల మీద జరుగుతున్న ఉద్దేశపూర్వక దాడులను, వివక్షపూరిత ధోరణులను తీవ్రంగా తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని కుల పెద్దలు స్పష్టం చేశారు.ఈ మేరకు బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ పటేల్,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పటేల్,బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పటేల్ , పీసీసీ మాజీ అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యులు వీ. హనుమంత రావు పటేల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ పటేల్ తదితర ప్రముఖులతో మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యులు సమావేశమయ్యారు.కాగా,గత ప్రభుత్వం మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం కోకాపేటలో 5, ఎకరాల భూమి కేటాయించిన విషయం తెలిసిందే.మున్నూరుకాపు ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ స్థలంలో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఆర్థిక వనరులు తదితర సమన్వయలోపాల కారణంగా పనులు ఆలస్యమ వుతున్న నేపథ్యంలో భవన నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యుల ఆధ్వర్యంలో రెండు రోజుల ఢిల్లీ పర్యటన జరిగింది.ఈ సందర్భంగా మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయడంతో పాటు, కులం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం గురించి సవివరంగా చర్చించారు.త్వరలో కుల పెద్దలు శ్రేయోభిలాషులు, దాతలు తదితరులతో సమావేశమై భవన నిర్మాణం పనులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. అందుకోసం అవసరమయ్యే, వనరుల సమీకరణ సహా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారని ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యులు ప్రకటించారు.అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన కుల జనాభాలో మున్నూరు కాపుల సంఖ్యను అత్యంత తక్కువ చేసి చూపించడం దారుణమని సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది.మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తగ్గించి చూపడం యాదృచ్ఛికంగా జరిగింది కాదని, మున్నూరు కాపులను సామాజికంగా, రాజకీయంగా అణగదొక్కడానికే కుట్ర పూరితంగా జరిగిన పరిణామమని.. చర్చ సందర్భంగా కుల పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు.కనీస అవగాహన, పరిజ్ఞానం లేకుండా, వాస్తవాలను గ్రహించకుండా,పరిగణలోకి తీసుకోకుండా మున్నూరు కాపుల సంఖ్యను తగ్గించి మూడు శాతంగా చూపించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించారు.ఇందుకు సంబంధించి తక్షణమే కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరుకాపు సమాజాన్ని ఐక్యం చేసి హక్కులను కాపాడుకునే దిశగా పోరాటాలకు పిలుపునివ్వాలని నిర్ణయించారు.హైదరాబాద్ లో సమావేశమై ఇందుకు సంబంధించిన కార్యాచరణను ప్రకటించనున్నట్లు మున్నూరు కాపు సంఘం, ట్రస్ట్ ఫౌండేషన్ స్పష్టం చేసింది.రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో మున్నూరుకాపు ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రౌతు కనకయ్య పటేల్, సభ్యులు మంగళారపు లక్ష్మణ్ పటేల్,పన్నాల విష్ణువర్ధన్ పటేల్,రమేష్ హజారి పటేల్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్,నాయకులు ఇసంపల్లి వెంకన్న పటేల్, కాశెట్టి కుమార్ పటేల్ ఆవుల రామారావు పటేల్,వెంగళ రమేష్,ప్రముఖ మ్యూజిషియన్ సామల వేణు,మహిళా నేతలు కొణతం దీపిక, ఆకుల శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.




# ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సన్మానించిన కౌన్సిలర్

**ఇల్లందు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**



ఇటీవల జరిగిన ఇల్లందు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఘనవిజయం సాధించిన భూక్య రవికుమార్ నాయక్ ను శనివారం 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో మరెన్నో ఎ ద వ ు ల న ు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. రవికుమార్ నాయక్ లాయర్ వృత్తిలో మరింతగా రాణించాలని కోరారు.

---

# దళిత రత్న అవార్డు అందుకున్న పమ్మి రవి

## - అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో ఘన సత్కారం

**గాంధీచౌక్,ప్రభాతవార్త,ఏప్రిల్ 18:**



హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పమ్మి గ్రామానికి చెందిన రవి కి ప్రతిష్టాత్మక "దళిత రత్న" అవార్డు ప్రధానం చేశారు . హైదరాబాదులోని రవీంద్ర భారతి లో జరిగిన 135వ జయంతి కార్యక్రమంలో ప్రభుత్వ ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్ కో కన్వీనర్ శివకుమార్ అధ్యక్షతన జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి కమిటీ సభ్యులు తెలంగాణ మాదిగ హక్కుల వ్యవస్థాపకులు జన్ను కనకరాజు మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ పాల్గొని అవార్డు అందజేశారు. సమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో సేవలందిస్తున్నందు కు పమ్మి రవి ఈ అవార్డు కు ఎంపిక చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలకు అవగాహన సేవా కార్యక్రమం కొనసాగిస్తున్న పమ్మి రవి సేవలు అభినందనీయమన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో చురుకైన పాత్ర పోషిస్తూ తెలంగాణ ధూంధాం కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య చేసినటువంటి పమ్మి రవి వారు గ్రామం పమ్మి వారి ఊరు పేరుని ఇంటిపేరుగా మార్చి పమ్మి రవి గా గుర్తింపు పొంది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎల్.ఎల్.బి పూర్తి చేసినారు బడుగు బలహీన వర్గాలకు ఆదర్శంగా నిలిచినటువంటి పమ్మి రవి భవిష్యత్తులో కూడా ఇదే తరహాలో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.. పమ్మి రవి మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని కి కృతజ్ఞతలు తెలిపారు ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని తెలిపారు.

## దమ్మపేటలో మాజీ ఎమ్మెల్యే జలగం జన్మదిన వేడుకలు

దమ్మపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

జలగం యువసేన ఆధ్వర్యంలో మండల కేంద్రం దమ్మపేటలో మాజీ ముఖ్యమంత్రి తనయుడు, మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి ఖమ్మం జిల్లా టైగర్ జలగం వెంకటరావు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జలగం జన్మదినం పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఆయన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన అభిమానులు జన సందోహం మధ్య ఉత్సాహంగా జలగంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో జలగం యువసేన ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి వెంకట రామారావు, దార మల్లికార్జునరావు, కోటగిరి రామకృష్ణ, రావు శ్రీధర్, సోయం రాజుబాబు, చిన్నశెట్టి శశి, మహదేవ చారి, బోయిన రామకృష్ణ, పాకనాటి శీను, తల్లా సాయి, తాళ్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వేదాంతపురం మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన నాయకులు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

మండలంలోని వేదాంతపురం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సోమిని శివశంకర్ ప్రసాద్ గత వారం రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ



ఇటీవల స్వగృహానికి చేరుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీఆరఎస్ కీలక నాయకులు కాసాని చంద్రమోహన్, డాక్టర్ బి. ప్రసాదరావు బీఆరఎస్ నాయకులతో కలిసి శనివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. త్వరగా పూర్తిగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షి ంచారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో రిటైర్డ్ ఉద్యోగి జుజ్జురపు శ్రీరామమూర్తి, జీవన్ రావు, ఎస్ వీరరాజు తదితరులు పాల్గొన్నారు.

### ప్రారంభమైన ముత్యాలమ్మ తల్లి జాతర

## అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 29వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైనంది. ఈ సందర్భంగా పురోహితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు, కుంకుమ పూజలు, అలంకరణలు నిర్వహించారు. ఇదిలా ఉండగా ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ బిఆరఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసింది.



ఈ కార్యక్ర మంలో రావు జోగేశ్వ రరరావు, దారా మల్లికార్జున రావు, దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మసేవాసదనంలో జలగం బర్తడే వేడుకలు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

స్థానిక అమ్మసేవా సదనం ఆశ్రమంలో కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంక(్రరావు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.




చారు. జలగం యువసేన నాయకులు చిక్కం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆశ్రమంలోని వ ద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వ ద్ధులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటగిరి మోహన్ రావు, వేముల ప్రకాష్, కొటారు చలపతిరావు, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, పల్లపు శ్రీరామ్మూర్తి, ఆరేపల్లి కిరణ్ కుమార్ గౌడ్, భూక్య శ్రీను, వేముల పండు, నారాయణ, ప్రసాదు, బండి రామకృష్ణ, నాయుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు వరం

### సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

తల్లాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడపడుచుకు వరంగా మారిందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కొనియాడారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు, 48 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణి అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా పేదింటి ఆడపడుచుల కోసం వివాహం అయిన నాలుగైదు నెలలకే చెక్కు అందజేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, సర్పంచ్‌లు పెరిక నాగేశ్వరరావు, కటికి కిరణ్‌కుమార్, దీవెల వెంకటేశ్వరరావు, తేళ్ళపుట్ట, గుర్రం శ్రీనివాసరావు, జక్కంపూడి కిషోర్, కాపా సుధాకర్, తుమ్మలపల్లి రమేష్, మారెళ్ళ మల్లిఖార్జునరావు, తాళ్ళ జోసెఫ్, రాయల రాము, కొమ్మినేని విద్యాసాగర్, తూము వీరభద్రరావు, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, అడపా అనిల్, గణేశుల రవి, కర్నాటి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు : సిఐ నాగరాజు

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని స్థానిక సిఐ నాగరాజు పేర్కొన్నారు. శనివారం రాష్ట్రవ్యాప్త కార్యాచరణలో భాగంగా అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ సమీపంలో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలపై ప్రజల్లో బాధ్యత పెరగాలని కోరారు. తనిఖీల్లో భాగంగా సుమారు వందకు పైగా వాహనాలను పరిశీలించగా నెంబర్ ప్లేట్లు లేని 50 వాహనాలను గుర్తించినట్లు తెలిపారు. నిబంధనలు పాటించని వారికి, త్రిబుల్ రైడింగ్ చేసే వారికి ఈ సందర్భంగా పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎసఐ యయాతి రాజు, ఎసఐ అఖిల, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## మినీ ప్లీనరీ విజయవంతం చేయండి

దమ్మపేట రూరల్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త :

నేటి సాయంత్రం ఖమ్మంలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరీ విజయవంతం చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే



తాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరీ ఖమ్మం మమత హాస్పిటల్ గ్రౌండ్ నందు నేటి సాయంత్రం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని కావున అశ్వారావుపేట నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, సీనియర్ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, విద్యార్థి యువజన నాయకులు, వార్డు సభ్యులు ,మహిళా నాయకులు, తదితరులు పాల్గొని ప్లీనరీ విజయవంతం చేయాలని కోరారు.

## కరాటెలో శిక్షణ పొందిన అచ్యుతాపురం విద్యార్థులు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



మండల పరిధిలోని అచ్యుతాపురం ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కరాటె శిక్షణ పొందారు. ఇందులో 24 మంది బాలికలకు భద్రాచలంకు చెందిన సీనియర్ కరాటె ఇన్‌స్ట్రక్టర్ ముర్రం నాగార్జున జ్ఞాపకార్థం ఎల్లో బెల్ట్ సర్టిఫికెట్‌ను హెచఎం షాహీనా బేగం, ఉపాధ్యాయుల చేతుల మీదుగా గడ్డం వెంకన్నబాబు బ్లాక్ బెల్ట్ సెకెండ్ డాన్, కరాటె మాష్టర్ జి శేఖర్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన సదుపాయాలు

### విద్యార్థులకు 21 వస్తువుల కిట్ పంపిణీ

### ఎంఈఓ హెచ్ఎం లు పాపాలాల్ అజ్మీర్ శంకర్

*కారేపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు ప్రభుత్వం కల్పించిందని మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ హెచ్ఎంలు పాపాలాల్ అజ్మీర శంకర్ లు అన్నారు. మండల పరిధిలోని మాదారం గుంపెల్ల గూడెం గ్రామంలో శనివారం నిర్వహించిన బడిబాట అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ



పాఠశాలల్లో చేర్పించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు 21 వస్తువుల కిట్టును ప్రభుత్వ అందజేస్తుందన్నారు అదేవిధంగా పిల్లలకు పోషక పదార్థాలు గల అల్పాహారాన్ని ప్రతిరోజు అందించే ప్రణాళికను అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మరియు ఉచిత సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు వంటి సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతున్నదని, తల్లిదండ్రులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు., విద్య అనేది పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ముఖ్యమైన సాధనమని, మంచి పునాది కోసం ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేయాలని సూచించారు. , ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా గ్రామ స్థాయిలో విద్యా ప్రమాణాలను పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాగంటి నాగేశ్వరరావు సర్పంచ్ కృష్ణవేణి పంచాయతీ సెక్రటరీ సంతోష్ కుమార్ ఉపాధ్యాయులు హరీష్ సమ్మయ్య ఉమా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో చలివేంద్రం నీ ఏర్పాటుచేసిన మోక్షిత నీది ఫౌండేషన్

### చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కాపా

### చంద్రకళ వైస్ చైర్మన్ కట్ల సంతోష్

*వైరా టౌన్ ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)*

వైరా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మోక్షి తా నిధి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని వైరా మున్సిపల్ చైర్మన్ కాప చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ బస్టాండ్ ఎస్ఎమ్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సకులు మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్‌లో మోక్షి త నిధి ఫౌండేషన్ వారు ఏర్పాటు చేయడం చాలా ఆనందకరం ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన మోక్షి త నిధి ఫౌండేషన్ వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ప్రయాణికులు దప్పిక తీర్చుకోవడానికి చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలి. అదేవిధంగా గ్రామాలలో యువతకి మరియు నాయకులకు స్వచ్ఛంద సంస్థలకు ప్రతి ఒక్క వారికి గ్రామాల్లో వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి అని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో చలివేంద్రం ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ఎస్ ఎం బాల బోయిన వెంకటేశ్వరరావు, రాచకొండ సాయికుమార్, ఉయ్యూరు రామకృష్ణ, చెరుకూరి శ్రీనివాసరావు, గరిడేపల్లి కిషోర్, భానోత్ రవిచంద్ర, చింతపల్లి భాస్కరరావు, నల్లపాటి నరసింహారావు, గుగులోత్ నరసింహారావు, గోంగూర రామారావు, శీలం నరసింహారావు, ఉదారపు పూర్ణచంద్రరావు, తోటకూరి సాయి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి సమస్యలపై ఏప్రిల్ 21వ తేదీన జరిగే ధర్నాను జయప్రదం చేయండి.

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు.

### మెరుగు సత్యనారా యణ.

*ఏన్కూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :*

ఉపాధి సమస్యలపై ఈనెల 21వ తేదీన మండల కేంద్రమైన ఏన్కూరులోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం ముందు జరిగే ధర్నానుజయ ప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మె రుగు సత్యనారాయణ కోరారు. మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండా కేసుపల్లి గ్రామాల్లోని ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలను తెలం గాణ వ్యవసాయ కార్మిక సంఘం..మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి ఉపాధి కూలీల సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ..కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ పనిని రద్దు చేసే ప్రయ త్నంలో భాగంగా..కార్పొరేట్ల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. అందులో భాగమే..వీబీజీ రాంజీ బిల్లు తెచ్చి కేంద్రం 60 శా తం భరిస్తుందని..రాష్ట్రం 40శాతం బడ్జెట్ భరించాలని ఆయన అన్నారు. కేంద్రం ప్రాధాన్యత ప్రకారమే పనిచేయాలని బిల్లు తేవడం జరిగిందని..చట్టం స్థా నంలో పథకం తేవడం దుర్మార్గమైనదని..వెంటనే ఈ బిల్లురద్దు



చేయాలని ఆ యన డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పు నఃరుద్ధరించాలని..ఉపాధికి పెరిగిన బడ్జెట్ రేషియోలో 3.లక్షల కోట్లు కేటా యించాల్సి ఉండగా.. 53.లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్లో కేవలం 86.వేల కోట్లు మా త్రమే కేటాయించి ఉపాధి కార్మికులకు కూలి గిట్టకుండా చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పొమ్మనకుండానే పొయ్యి పెట్టినట్టు ఉపాధి పనిలో కూలి విభజన..రెండు పూటలా ఫోటో సిస్టం..డ్రోన్ సిస్టం..తెచ్చిందని పని ప్ర దేశాలలో కనీస సౌకర్యాలు లేకుండా. మెడికల్ కిట్టు లేకుండా..పారా..గడ్డ పా ర..బొచ్చేలు ఇవ్వకుండా గత 12 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ఇబ్బందు లకు గురి చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. చేసిన పనికి బిల్లులు ఇవ్వకుం డా ఇబ్బందులు పెడుతున్నారని తక్షణమే పెండింగ్ బిల్లును విడుదల చేయా లని ఆయన డిమాండ్ చేశారు. గత నాలుగు నెలలుగా ఫీల్డ్ అసిస్టెంట్లకు కూ డా వేతనాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని..వెంటనే ఉపాధి కార్మికు ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని..ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలను తక్షణమే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతనంగా తెచ్చిన కేంద్ర ప్రభుత్వం వీబీజీ రాంజీ బిల్లును రద్దుచేసి పాత తరహాలోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునఃరుద్ధరించాల ని ఆయన కోరారు. వ్యవసాయంలో పని దినాలు తగ్గినందున గ్రామాల్లో ఉ పాధి పని డిమాండ్ పెరిగినందున ఉపాధికి కేంద్ర బడ్జెట్లో 3.లక్షల కోట్లు కేటా యించి సంవత్సరంలో 200 రోజులు పనులు కల్పించాలని..రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎ న్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మున్సిపల్.. కార్పొరేషన్ పట్టణాల్లో..ఉపాధి పనిని ప్రవేశపెట్టాలని..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజు కూలి 400 రూపాయలు ఇస్తామని చెప్పి మాట తప్పారని సంవ త్సరంలో 150 రోజులకు పని పెంచుతామన్న హామీని కూడా నెరవేర్చలేదని.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో వ్యవసాయ కూలీలకి సంవత్సరానికి 1 2,000 వేల రూపాయలు..ఇస్తామన్న హామీని తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్, మండల నాయకులు నామా కృష్ణారావు, స్థానిక నాయకులు రాయల బాబు, ఆర్ వెంకటేశ్వర్లు, మాతారపు లక్ష్మయ్య, జగ్గులు, నాగులు, మలకం వెంకట మ్మ, చల్ల రమాదేవి, రాయల శేషమ్మ, ఆర్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి సారూ...!

*తల్లాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి సారూ.. అంటూ మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయిన అద్దంకి కళావతి, నరసింహారావు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మాది నిరుపేద కుటుంబం అని, భర్త పక్షవాతంతో బాధపడుతున్నాడని, ముగ్గురు ఆడపిల్లలతో, పట్టాలు కట్టుకున్న రేకుల షెడ్డులో నివశిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆ కుటుంబం అధికారులను వేడుకుంటుంది.




# ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి కౌన్సింలింగ్: వైరా ఎస్సై

*వైరా టౌన్ ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)*

వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవాలని వైరా ఎస్సై రామారావు



అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైరాలో ఖిఅరైవ్ అలైవ్ఖి వంటి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ట్రాఫిక్ నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వాహనదారుల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీస్ శాఖ కౌన్సిలింగ్ కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలతో పాటు ఈ కౌన్సిలింగ్ ద్వారా అవగాహన నిర్వహిస్తున్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన అధికారులు

*తల్లాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

స్థానిక రైతు వేదికలో మూడో దఫా వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా విచ్చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



దయానంద్‌ను ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు, తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, వైరా మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్ కాపా సుధాకర్, తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావులు సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయితీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పాలవకర్గాలు గెలిచిన మూడు నెలల వ్యవధిలోనే మూడు సార్లు గ్రామపంచాయితీల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎమ్మెల్యే చేతుల మీదుగా వార్డు సభ్యులకు, ఉప సర్పంచ్‌లకు శిక్షణా సర్టిఫికెట్లు, షీల్డ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా చౌదరి, సర్పంచ్‌లు కటికి కిరణ్‌కుమార్, దీవెల వెంకటేశ్వరరావు, పోట్రు స్వరూప, రుద్రాక్ష చారి, బండి బాలశౌరి, ఏరువ గోపాలరావు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఉద్యోగులకుమజ్జిగ పంపిణీ చేసిన డిఎం లక్ష్మీనారాయణ..

**సత్తుపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

సత్తుపల్లి డిపోలో ఆర్టీసీ ఉద్యోగుల వేసవిలో వడదెబ్బ నుండిఉపశమనంపొందేందుకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ ్మనారాయణ తెలిపారు. శనివారం సత్తుపల్లి డిపోలో ఆర్టీసీ ఉద్యోగులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్థఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది అని అన్నారు. వేసవిలో ఉద్యోగులు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు సంస్థ ఉద్యోగులందరికీ మజ్జిగ పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు. వేసవి మొత్తం ప్రతిరోజు ఉదయం 11 గంటలకల్లా ఉద్యోగులకు పంపిణీ చేసేందుకు మజ్జిగ సిద్ధంగా ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్క ఉద్యోగి ఈ సదా



అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వడదెబ్బ నుండి ఉపశమనం పొందాలని డిపో మేనేజర్ లక్ష్మీ ్మనారాయణఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సిలువేరు సాహితి,వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, టి ఐ త్రీ జాకబ్, కాంతారావు, ఏ డి సి లు విజయ్ కుమార్, వెంకటయ్య,రమేష్,సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ నారాయణ, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించండి...

**- ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం...**

**సత్తుపల్లిఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

సింగరేణిసత్తుపల్లి ఏరియా జేవీఆర్ ఓసీ లో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏరియా వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్య అధ్యక్షత వహించ గా ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్తుపల్లి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యంగా సత్తుపల్లి ఏరియా పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా యూనియన్ పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్మికులకు ఎదురవుతున్న ఇబ్బందులు, ఇతర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. యూనియన్ కార్యకలాపాలను కేడర్ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని, ప్రతి కార్మికుడికి అండగా



నిలవాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో యూనియన్ తరపున చేపట్టబోయే కార్యక్రమాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ సూర్యప్రకాష్ , జాయింట్ సెక్రటరీ భరణి , జే వి ఆర్ ఓసీ, కిష్టారం, సీ హెచ్ పి పిట్ కార్యదర్శులు నరసింహ రావు , కిషోర్ , ప్రసాద్ , అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ఉపేంద్ర చారి , బ్రాంచ్ కౌన్సిల్ సభ్యులు సుశీల్ కుమార్ , మహేష్, యాకుబ్, క్రాంతి, జోసెఫ్, సుమన్, బి. సుధాకర్, శంకర్, రాజేష్ యూనియన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో చలివేంద్రాలు...

**- చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే**

**సత్తుపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

వేసవి ఎండలు రోజురోజుకి తీవ్ర ఉష్ణోగ్రతలు ఉండటంతో పట్టణప్రజానీకం తోపాటు, ప్రయాణికులు ఎండ వేడికి నాన అవస్థలు పడుతున్నారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా వచ్చే పొయ్యే ప్రజలకు ఉపశమనం కలగటానికి సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్పర్సన్ మహమ్మద్ రెహానా కమలపాష, కమిషనర్ కే నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలి వేంద్రాలను, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శనివారం ప్రారంభించారు. సత్తుపల్లి పట్టణంలోని పాత సెంటర్లోని ( కాకర్లపల్లి రోడ్డు) బోసు బొమ్మ రింగుసెంటర్లోని, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సమీపంలోని మూడు ప్రాంతాల్లోని మున్సిపాలిటీ ఆధ్వర్యంలోఈచలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. వేసవికాలం పూర్తి అయ్యేంతవరకు ప్రజలకు స్వచ్ఛమైన చల్లని త్రాగునీరు అందిస్తున్న మున్సిపాలిటీ వారికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ సురేష్ నారాయణ, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఎండి కమల్ పాష, కౌన్సిలర్స్




మందపాటి ప్రభాకర్ రెడ్డి, దూదిపాళ్ళ రాంబాబు, విరివాడ అపర్ణనాగభూషణం, గ్రాండ్ మోలాలి, జగన్నాథం శీను, కర్నాటి విజయలక్ష్మి ్మ, నసీమా షరీఫ్, పరస మానస రామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**- పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు నతానియల్ రాజ్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:**

దళిత క్రైస్తవులకు వ్యతిరేకంగా అమల్లో ఉన్న ఉత్తర్వులను తక్షణమే రద్దు చేసి, వాటి పరిధి నుండి దళితులను మినహాయించాలని పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ వేపూరి నతానియల్ రాజ్ డిమాండ్ చేశారు. శనివారం తహశీల్దార్ శ్రీనివాస్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు తమ ఇష్టానుసారంగా మతాన్ని ఎంచుకునే హక్కు కలిగి ఉండాలని, ఇతర వర్గాలైన ఓసి, బీసీ, ఎస్టీలకు లేని మత పరిమితులు ఎస్సీలకు ఎందుకు విధిస్తున్నారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు. బౌద్ధం, సిక్కు మతంలో మారిన దళితులకు ఎస్సీ హోదా కొనసాగుతుండగా క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు నిరాకరించడం వివక్షకు నిదర్శనమని అన్నారు. చారిత్రాత్మకంగా దళితుల విద్య, ఆరోగ్యం పురోగతిలో క్రైస్తవ మిషనరీలు కీలక పాత్ర పోషించాయని, ఈ నేపథ్యంలో మార్పిడి అయిన దళితులను శిక్షి ంచేలా విధానాలు ఉండకూడదని అన్నారు. ఏ మతంలో ఉండాలన్నది వారి వ్యక్తిగత నిర్ణయం అని దానిపై ఎవరు ఆంక్షలు విధించే హక్కు లేదని అన్నారు. జ్యోతిరావు పూలే అంబేద్కర్ స్ఫూర్తితో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దిబ్బెందుల సాయికుమార్, మాజీ అధ్యక్షుడు కబీర్ దాస్, పాస్టర్లు శ్రీకాంత్, ఇసాక్, తిమోతి, ఎలీషా, పౌల్ తదితరులు పాల్గొన్నారు.



## గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**ములకలపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో 202627 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ములకలపల్లి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ జి. సునీత ఒక ప్రకటనలో తెలిపారు.ప్రవేశం కోరుకునే విద్యార్థులు ఈ నెల 6వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు జూనియర్ కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ హెచ్ఈసీ గ్రూపులలో ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. వీటితో పాటు వృత్తి విద్యా కోర్సులు మరియు సైనిక కళాశాలల్లో శిక్షణ పొందే అవకాశం కూడా ఉంటుందని వివరించారు.అర్హత కలిగిన విద్యార్థులు పూర్తి వివరాల కోసం ములకలపల్లిలోని గురుకుల కళాశాలను లేదా తమకు సమీపంలో ఉన్న గురుకుల విద్యాలయాలను సంప్రదించాలని ప్రిన్సిపాల్ సునీత ఈ సందర్భంగా కోరారు.




## ఎన్ఐఏ నోటీసులు భావ ప్రకటనకు సంకెళ్లు..

**- పౌర హక్కుల రాష్ట్ర నేతలు రవి, శ్రీనివాసరావు..**

**సత్తుపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



జాతీయ దర్యాప్తు సంస్థ ఉపా కేసులో సీపీఐ ( ఎం ఎల్ మాస్ లైన్) రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు కు నోటీసు జారీ చేయడం బావ ప్రకటన స్వేచ్ఛకు సంకెళ్లు వేయడమేనని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రవి ,జిల్లా సహాయ కార్యదర్శి కె .శ్రీనివాసరావు శనివారం పత్రికలకు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వందలాది మంది హక్కుల కార్యకర్తలు, కవులు,కళాకారులు,ఉద్యమ నాయకులకు ఎన్ఐఏ నోటీసులు జారీ చేస్తూ నిర్బంధ వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు.పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఉద్యోగుల సంఘం మాజీ నాయకులు దేవీ ప్రసాద్, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత నందినీ సిద్దారెడ్డి వంటి ప్రముఖులకు కూడా నోటీసులు అందడం దారుణమన్నారు.దర్యాప్తు పేరుతో వ్యవహరిస్తున్న ఈ తీరు చట్టబద్ధ పాలనకు విరుద్ధమన్నారు. రాజకీయ స్వేచ్ఛని హరిస్తూ నిరసనలేని పాలనను కేంద్ర ప్రభుత్వం కోరుకుంటుందనిఆరోపించారు. ఎన్ ఐ ఏ పేరుతో రాష్ట్రంలో జరుగుతున్న హక్కుల ఉల్లంఘనల పట్ల రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని రవి, శ్రీనివాసరావు, లు కోరారు. బొంబాయిపేలుళ్లసందర్భంగా ఉగ్రవాద కార్యకలాపాల నిరోధం కోసం ఏర్పడ్డ జాతీయ దర్యాప్తు సంస్థను దేశంలో వామపక్ష భావజాలం నిరోధానికి కేంద్రం దుర్వినియోగపరుస్తుందని విమర్శించారు.రంగారావుతోపాటు ఇతరులకు అందజేసిన నోటీసులనుఉపసహరించుకోవాలని రవి ,శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు.

## రోడ్డుపై తవ్వకాలు.. ట్రాఫిక్‌కు ఆటంకం

**- రాత్రి సమయంలో ప్రమాదాలకు తోవా**

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 18,ప్రభాతవార్త:**



పట్టణ పరిధిలో ప్రధాన రహదారిపై జరుగుతున్న పైప్‌లైన్ పనులు వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అభివృద్ధి పేరుతో రోడ్లు వేయడం మరమ్మత్తుల పేరుతో గుంతలు తోవడం,రహదారి పక్కన భారీగా గుంత తవ్వి పైపులు వేస్తుండటంతో ఒక వైపు రోడ్డు మూలంగా, మరోపక్క నిలిచిపోతున్న ట్రాఫిక్, మిషన్ పైప్ లైన్ లో మరిమత్తుల కోసం రహదారి పక్కన రాళ్లు,మట్టి గుంపులు పేరుకుపోవడంతో వాహనాలు నెమ్మదిగా కదలాల్సి వస్తోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, స్కూల్ బస్సులు ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలిపారు.పనులు నిర్వహిస్తున్న సిబ్బంది హెచ్చరిక కోసం కోన్లు ఏర్పాటు చేసినప్పటికీ, పూర్తి స్థాయిలో భద్రతా చర్యలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో లైటింగ్ లేకపోవడం ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే పనులను వేగవంతం చేసి, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## వేసవిలో మట్టికుండ నీళ్లు శరీరానికి ఎంతో మేలు.....

### ఉపసర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి.

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 18(ప్రభాత వార్త)*

మట్టి కుండలో నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిదని, వేసవిలో మట్టికుండ నీళ్లు శరీరానికి ఎంతో మేలు చేస్తాయని ఏలువారి గూడెం గ్రామ ఉపసర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి తెలిపారు. శనివారం ఏలువారి గూడెం గ్రామ పంచాయతీ ఆవరణంలో సర్పంచ్ గుగులోత్ తులసి, ఉపసర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి పట్లాడుతూ..మట్టి కుండలో నీళ్ల తాగడం ఆరోగ్యానికి చాలా మంచిదని, ఇది నీటిని సహజంగా చల్లబరిచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుందన్నారు.




అంతేకాకుండా మట్టి కుండలోనే నీళ్లు రోగనిరోధక శక్తిని పెంచుతుందని, ఫ్రిజ్ నీటిలా కాకుండా, ఇది గొంతు సమస్యలను దగ్గు, జలుబు వంటి సమస్యలు కలిగించకుండా కాపాడతాయని అన్నారు. మట్టిలోని ఖనిజాలు నీటిని క్షారగుణం కలిగిస్తాయని, ఇది వేసవిలో శరీరానికి ఎంతో మేలు చేస్తుందని, మట్టి కుండలోని నీళ్లు తాగడం వల్ల ఎండదెబ్బ తగలకుండా శరీరాన్ని రక్షి ంచి, అవసరమైన ఖనిజాలను అందిస్తుందని తెలిపారు. మట్టి కుండ మలినాలను తొలగించి, నీటిని స్వచ్ఛంగా మారుస్తుందని అందుకే వేసవిలో ఏర్పాటు చేసే చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్నేహాలతో, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సి.హెచ్.సి ని ఆకస్మికంగా సందర్శించిన కాయకల్ప బృందం

*నేలకొండపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను శనివారం కాయకల్ప బృందం ఆకస్మికంగా సందర్శించింది.



వైద్య విధాన పరిషత్ అధికారులు డాక్టర్ సాయికిరణ్, డాక్టర్. ప్రియదర్శినిల కాయకల్ప బృందం హాస్పిటల్ లోని పరిసరాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల పంపిణీ ఏ విధంగా ఉంది, ఎన్ని రకాల మందులు ఉన్నాయి, ఎంత మందికి అందిస్తున్నారు, ప్రతీ రోజు ఓపీ ఎంతంటుంది, వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లో పారిశుద్ధంను పరిసరాలు తిరిగి పరిశీలిం చారు. అనంతరం వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. కాయకల్పకు అవసరమైన సౌకర్యాలు గురించి చర్చించారు. వైద్య సేవల పట్ల సంతృప్తిని వ్యక్తం చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సి.హెచ్.సి వైద్యాధికారులు డాక్టర్ మంగళ, డాక్టర్.కె.రాజేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..

### కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సై నాగరాజు

*కూసుమంచి, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త) :*

రోడ్డు భద్రత ప్రతిఒక్కరి బాధ్యత అని కూసుమంచి సీఐ సంజీవ్ అన్నారు. శనివారం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గట్టుసింగారం రోడ్డులో సీఐ సంజీవ్ ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్, అపోజిట్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, ట్రిపుల్ రైడ్ వంటి నియమాలపై గ్రామస్తులకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి, వాహనం నడిపేటప్పుడు వాడే హెల్మెట్, సీటుబెల్ట్ ప్రాధాన్యత వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ధరిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని సూచించారు. ద్విచక్రవాహనంపై ఇద్దరికంటే ఎక్కువమంది ప్రయాణించడం నేరంగా తెలియజేశారు. వాహనదారులంతా తప్పకుండా సూచనలు పాటించి వారివారి గమ్యాలకు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా నిర్మిస్తున్న చర్చి వివరాలు ఇవ్వండి.

### సమాచార హక్కు చట్టం 2005 ద్వారా వివరాలు కోరిన బాలకృష్ణ గౌడ్.

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 18(ప్రభాత వార్త)*



తిరుమలాయపాలెం మండలం, రాజారం గ్రామంలో గత కొన్ని నెలలుగా అనుమానాస్పదంగా జరుగుతున్న ఒక నిర్మాణం (చర్చి) ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రంగపురం బాలకృష్ణ గౌడ్ ఆ నిర్మాణం వివరాలు కావాలంటూ శనివారం సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం రాజారం పంచాయతీ ఇంచార్జీ కార్యాదర్శికీ దరఖాస్తు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో అనధికార నిర్మాణాలు జరుగు తున్నా ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారని, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఈ నిర్మాణాన్ని క్రమబద్ధీకరించాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ప్రత్యేక చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల లేమితో రోడ్డెక్కిన రైతులు -

### జాతీయ రహదారిపై బైఠాయింపు.

*తిరుమలాయపాలెం ఏప్రిల్ 18 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో శనివారం మొక్కజొన్న రైతులు రోడ్డుపై నిరసన తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని తెలిపారు. మండల పరిధిలోని చుట్టుపక్కల మొక్కజొన్న రైతులందరూ నేషనల్ హైవేపై బైఠాయించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తమ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అటుగా వెళ్తున్న వాహనాదారులకు రవాణా అంతరాయం కలిగింది. వ్యవసాయ శాఖ ప్రోత్సాహంతో 6 వేలఎకరాల్లో మొక్కజొన్న సాగు చేసినప్పటికీ, పంటకు సరైన ధర దక్కకపోవడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోయారని వారు మండిపడ్డారు. పంట పండితే కొనుగోలు చేసే నాధుడు లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిండిప్రోలు, తిట్టెలపాడు, తాళ్లచెరువు, కేశవపురం గ్రామాల రైతులు పాల్గొన్నారు.






## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన, దిష్టిబొమ్మ దగ్ధం

*నేలకొండపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:*

పార్లమెంట్ లో మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ కూటమి వైఖరికి నిరసనగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు శనివారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు కాంగ్రెస్ కూటమి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన ఆందోళన



నిర్వహించారు. కాంగ్రెస్ కూటమి వైఖరికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ మాట్లాడుతూ పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల అమలు 131వ రాజ్యాంగ సవరణ బిల్లు పై జరిగిన ఓటింగ్‌లో బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ కూటమి తీరును ఆయన తీవ్రంగా దుయ్యబెట్టారు.మహిళల హక్కులను కాలరాసిన కాంగ్రెస్ కూటమికి రాబోయే రోజుల్లో మహిళా లోకం తగిన బుద్ధి చెబుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, బిజెపి జిల్లా, మండల నాయకులు భవనాసి దుర్గారావు, సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్షవర్ధన్, స్వామిదాసు ఎలిగేటి గిరి, కందరబోయిన గోపి, కందరబోయిన వెంకటరమణ, ఎలిగేటి వెంకటేష్, గుండెపోగు క్రాంతి, తోకటి నాగచారి, తేజావత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పినపాకలో విద్యుత్ సరఫరాను ప్రారంభించిన సర్పంచ్ గుర్రం

*తల్లాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పినపాక గ్రామంలో విద్యుత్ సరఫరాను సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ప్రారంభించారు. శనివారం ఏడిఈ సతీష్, కుర్నవల్లి ఏఈ కృష్ణ కాంత్‌తో కలిసి ఎన్నో ఏళ్ళుగా విద్యుత్ సమస్యతో



బాధపడుతున్న కాలనీ వాసులకు విద్యుత్ సమస్య లేకుండా పరిష్కరించడంతో గ్రామస్థులు పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# అమెరికాతో మోడీది చీకటి ఒప్పందం..

### యూత్ కాంగ్రెస్ పాలేరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ అంబటి ఈశ్వర్

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :** నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాతో చీకటి ఒప్పందాలు చేసుకున్నదని యూత్ కాంగ్రెస్ పాలేరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ అంబటి ఈశ్వర్ మండిపడ్డారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నాచౌక్‌లో జరిగిన మహాధర్నా కార్యకమ్రంలో పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మంత్రి సీతక్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్, నేషనల్ యూత్ ప్రెసిడెంట్ ఉదయ్‌బాను, స్టేట్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్‌రెడ్డి, ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ వేజండ్ల సాయికుమార్‌లతో కలిసి ఈ కార్యకమ్రంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమెరికాతో చీకటి ఒప్పందా లు చేసుకుని అమెరికా యొక్క వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల ఎత్తి వేసా రని, దీనివలన భారతదేశంలో రైతుల తీవ్రంగా నష్టపోతున్నా రన్నారు. భారత దేశంలో మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి భారతదేశంలో యువకులు, కార్మికులు, కర్షకులు రోడ్డున పడ్డారన్నారు. ఈ దేశానికి వెన్నుముక అయినటువంటి రైతుల పొట్ట కొట్టి, వారిని రోడ్లపైకి లాగే విధంగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాతో చీకటి ఒప్పందాలతో భారతదేశంలోని రైతుల తీవ్రంగా నష్టపో



తున్నారని, భారత్ అమెరిక చేసుకున్న ఇండో అమెరికన్ డీల్ ను వ్యతిరేకి స్తూమన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి 150 మందిలో ర్యాలీగా వెళ్లారు.

# వరి కొనుగోళ్లలో నెంబర్ 1

**- రైతులకు మెరుగైన సేవలందిస్తున్న ఆంధ్ర బ్యాంక్**

**- ఏదులాపురం మున్సిపాలిటీ చైర్మన్ అనిత**

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్:



జిల్లాలోనే వరి కొనుగోలు కేంద్రాలలో నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకున్న ఏకైక సొసైటీ టేకులపల్లి ఆంధ్ర బ్యాంక్ సొసైటీ... రైతులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ వారు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఎగుమతి చేస్తూ జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిందని ఏదూలాపురం మున్సిపాలిటీ చైర్మన్ అనిత అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ డివిజన్ లోని గుర్రాలపాడు లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నాకు పదవి వచ్చి ఆరు నెలలు కూడా కాలేదు.. కానీ ఈ సొసైటీ గురించి నేను గతంలోనే విన్నాను. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనునిత్యం వారికి అండగా ఉండి వారి ధాన్యాన్ని కొనుగోలు చేస్తారు. బ్యాంక్ ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు సెంటర్లను పర్యవేక్షి స్తూ



సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం హర్షించదగ్గ విషయం. రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు దళారుల మాటలు నమ్మొద్దు : ఏఎంసీ చైర్మన్ హరినాథ్ బాబు రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోకండి.. రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం. రైతులకు ఎప్పటికప్పుడు కావలసిన ప్రతి అవసరాన్ని తీర్చే ప్రభుత్వం మనది. మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దగ్గరకు తీసుకురండి. పరిష్కారమయ్యే దిశగా బ్యాంకు సిబ్బందితో, ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తాను. మిగిలిన సెంటర్ తో పోలిస్తే మా సెంటర్ భేష్ : బుర్ర మహేష్, 7 హార్డ్ కౌన్సిలర్ నేను రైతు బిడ్డను... రైతులు పడే కష్టాన్ని నా చిన్నతనం నుండి నేను చూస్తున్నాను. నేను కూడా గత 10 ఏళ్ల నుండి వ్యవసాయం చేస్తున్నాను. మిగిలిన సెంటర్లతో పోలిస్తే మా సొసైటీ నూటికి నూరుపాళ్ళు చాలా గొప్పది. దాదాపు అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులు తీసుకొని వచ్చిన ధాన్యానికి కొర్రీలు పెడుతూ వారిని ముప్పు తిప్పలు పెడతారు కానీ మా దగ్గర అలాంటిది జరగదు.. రైతు వ్యవసాయ భూమి మా పరిధిలో లేకున్నా ఈ కేంద్రానికి తీసుకొని వస్తే ఆ వడ్లను కూడా మా సొసైటీ ఎగుమతి చేస్తుంది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఖమ్మం రూరల్ తాసిల్దార్ వినయేందర్ రెడ్డి, ఐదవ వార్డ్ కౌన్సిలర్ బానోతు ప్రసాద్, బ్యాంక్ సీఈఓ బుర్ర అశోక్, పి పి సి ఇంచార్జ్ శేఖర్ రెడ్డి, ఏఈఓ ఆదర్శ్, వీఆర్వో వీరబాబు, రైతులు దొడ్డ శ్రీనివాసరావు, దొడ్డ చంద్రయ్య, కుర్నావెంకలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- జిల్లాలోని 181 సంక్షేమ హాస్టళ్లలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు**

**- విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పోటీలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల నిర్వహణ**

**- జూన్ 2లోగా 100 శాతం రైతు నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలి**

**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా చేపట్టనున్న వెల్ఫేర్ వీక్ అమలుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం ఏప్రిల్ 18, ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న 7 రోజుల సంక్షేమ వారాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, సంక్షేమ శాఖల మరియు సంబంధిత శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకుల విద్యాలయాలలో పారిశుధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి కోసం క్విజ్, విద్యా విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని సూచించారు. అలాగే వసతి గృహాలలో అవసరమైన మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి వసతులు, విద్యా ప్రమాణాలపై చర్చించాలని తెలిపారు. విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, వేసవి శిబిరాలు, బడి బాట కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఖమ్మం జిల్లాలోని 181 సంక్షేమ హాస్టళ్లలో ఈ కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేయాలని, ప్రతి హాస్టల్‌కు ప్రత్యేక అధికారులను నియమించిన నేపథ్యంలో వారు రోజువారీగా కార్యక్రమాలలో పాల్గొని పర్యవేక్షణ చేయాలని సంబందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రస్తుతం 82 శాతం పూర్తయ్యిందని, రాష్ట్రంలో రెండవ స్థానంలో కొనసాగుతున్నామని, జూన్ 2వ తేదీలోగా 100 శాతం నమోదు పూర్తిచేయాలని వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సంక్షేమ వారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ శ్రీరాం, సంక్షేమశాఖ అధికారులు విజేత, జ్యోతి, నవీన్ బాబు, విజయలక్ష్మి ృ, హౌసింగ్ శాఖ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి మహా ప్రభో

**- మాకు కూడా నష్ట పరిహారం చెల్లించండి**

**- లేదంటే వీధిన పడతాం**

**- హృదయాన్ని తాకిన చంద్రశేఖర్ వేదన**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** మాకు న్యాయం చేయండి మహాప్రభో అంటూ ఒక కొబ్బరికాయ షాపు యజమాని వేడుకున్న వేదన పలువురు హృదయాన్ని తాకింది. వివరాలలోకి వెళితే భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం తూర్పుమెట్లకు ఎదురుగా గల కొబ్బరికాయ షాపును మాడవీధుల విస్తరణలో భాగంగా కూల్చివేశారు. కాగా కొబ్బరికాయల షాపు యజమాని ముందరపు చంద్రశేఖర్ తన తండ్రి సూర్యనారాయణ (లేటు) నాటి నుంచి సుమారు 50 సంవత్సరములకు పైగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం, భద్రాచలం రామాలయంకు తూర్పు మెట్లకు ఎదురుగా గల తన తండ్రి నుంచి వాటాగా వారసత్వరీత్యా సంక్రమించిన మా స్వంత స్థలం లో మా పూర్వీకులుకొన్న రిజిష్టర్డు డాక్యుమెంటు తేదీ డిసెంబర్ 12,1945 న 37.5 చదరపు గజములు స్థలంలో ఇంటి నెంబరు 4101/3 గల షాపులో కొబ్బరికాయల వ్యాపారము చేసుకొని ఉన్నామని, ఇట్టి కొబ్బరికాయల వ్యాపారం వృత్తి పైననే ఆధారపడి జీవించుచున్నామని వెల్లడిస్తున్నారు. ఈ తరుణంలో భద్రాచలం గ్రామపంచాయతీ అధికారులు మా షాపును



పరిశీలించారని, అన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారని తెలిపాడు. కావున ఇట్టి మాషాపును ప్రభుత్వము వారు మాడవీధుల విస్తరణలో భాగంగా" సేకరించినచో మాకుకూడా తగిన నష్టపరిహారము ఇప్పించవలసినదిగా కోరానని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు, ఆర్డీవో కు వినతి పత్రం సమర్పించానని, న్యాయపరమైన నా అభ్యర్థన మన్నించగలరని వేడుకున్నానని, కానీ నాకు ఎటువంటి నోటీసులు లేకుండా నా షాపును కూల్చి వేశారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కావున అధికారులు స్పందించి నాకు నష్టపరిహారం ఇప్పించి, న్యాయం చేయాలని కోరాడు.

# విద్యార్థులు గ్లోబల్ లీడర్స్‌గా ఎదగాలి

**- తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెపాటి శ్రీధర్**

**- శ్రీ చైతన్య గ్లోబల్ విస్తాలో ఘనంగా ఎడ్యూ పెస్ట్ వేడుకలు**

ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



స్కిల్ ఆధారిత సబ్జెక్టుల ద్వారా విద్యార్థులు గ్లోబల్ లీడర్స్ గా ఎదగాలని తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెపాటి శ్రీధర్ తెలిపారు. స్థానిక రుద్రమకోట రోడ్డు నందు గల శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా స్కూల్ లో ఎడ్యు పేస్ట్ 2.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. ఈ పాఠశాల కరికులంలో పొందుపరచబడిన పాత్ వేస్ అయినటువంటి ఫోటో జర్నలిజం, ఫైనాన్షియల్ లిటరసీ, ఫుడ్ అండ్ హెల్త్ సైన్స్, వంటి అంశాలలో స్కిల్స్ అభివృద్ధి చెందుతాయని, ఫలితంగా విద్యార్థులు ఆయా రంగాలలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని పేర్కొన్నారు. ఇవే కాకుండా ఆయుర్వేదం, ఖగోళ, న్యాయ, పురావస్తు, ఓషనోగ్రఫీ, ఎర్త్ సైన్సుక సంబంధించినటువంటి విషయాలలో విద్యార్థులకి అవగాహన కల్పిస్తూ వాటిని ఈ కార్యక్రమంలో ప్రదర్శించే విధంగా అవకాశం కల్పించామని తెలిపారు. ముఖ్య అతిథి కనపర్తి ప్రహర్ష మాట్లాడుతూ... స్టార్టప్ కంపెనీ స్థాపనకు సూచనలు, సలహాలు విద్యార్థులకు తెలియ చేశారు. ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ పొట్లూరి మందకృష్ణ , ప్రముఖ ఫోటో గ్రాఫిక్ ఈవెంట్ డిజైనర్ కోలపల్లి శ్రీనివాస్ కూడా అతిధులుగా విచ్చేశారు. పాఠశాలల డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి కి శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా స్కూలు ఎంతగానో ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పరిశోధానాత్మక, శాస్త్రీయ దృక్పథంతో పాటు శాస్త్రీయ విశ్లేషణ ఏర్పడుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ డా. యం. గీతిక , డీ. జి యం చేతన్ మాథుర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లీ దండ్రులు పాల్గొన్నారు.




# భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ బదిలీ

భద్రాచలం ప్రభాతవార్త :



భద్రాచలం ఏఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న విక్రాంత్ కుమార్ సింగ్ బదిలీ అయ్యారు. శనివారం ఐపీఎస్ ల బదిలీలలో భాగంగా ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కే. రామకృష్ణారావు ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు. విక్రాంత్ కుమార్ సింగ్ మెదక్ జిల్లా అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ( ఏ ఎస్ పి ) గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ తరుణంలో భద్రాచలం ఏజెన్సీ వాసులతో మమేకమై, శాంతి భద్రత పరిరక్షణలో తన దైన శైలిని చూపించి బదిలీ అయిన విక్రాంత్ కుమార్ సింగ్ కు పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలిసూపర్వైజర్

*కారేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాత వార్త*

చిన్నారులకు సమతుల్య ఆహారం అందజేస్తేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని గ్రామాల్లో తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ రాధమ్మ అన్నారు. సింగరేణిమండలం, వెంకట్యా తండా పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమాలు ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం వేడుకలను అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధమ్మ మాట్లాడుతూ పిల్లలు, మహిళల ఆరోగ్యానికి సరైన పోషకాహారం ఎంత ముఖ్యమో వివరించారు. సమతుల్య ఆహారం, తగిన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి పాలు, గుడ్లు, కూరగాయలు, పండ్లు వంటి పోషకాహారం అవసరమని సూచించారు. పోషణ్ పక్వాడలో భాగంగా గ్రామస్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందన్నారు. అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందిస్తూ, ఆరోగ్య పరీక్షలు కూడా చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో పోషకాహారంపై చైతన్యం పెరుగుతోందని తెలిపారు.సమగ్ర పోషణ లక్ష ్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ పోషణ్ పక్వాడ కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందన్నారు. పిల్లల ఆరోగ్యం మెరుగుపడేందుకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా మరిన్ని ప్రత్యేక చర్యలు చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వైద్యురాలు హిమబిందు, అంగన్‌వాడి టీచర్లు జర్పుల శాంతి, బానోత్ కుమారి, గుగులోత్ సుజాత, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్త రాధా, మహిళలు జనయిత్రి, నిరోషా, రమ్య, స్వాతి, లావణ్య, అరుణ, పిల్లలు పాల్గొన్నారు.

# వివో ఏల ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా కుప్రని భారం తగ్గించాలి

## ఉద్యోగ భద్రత కల్పించాలి జిల్లా కార్యదర్శి కుర్ర

*కారేపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

ఐకెపిలో పనిచేస్తున్న వివో ఏ లకు పని భారం తగ్గించడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వివో ఏల సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి మండలం గాంధీనగరంలో శనివారంఐకెపి వివో ఎలా ఉద్యోగుల సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూవివో ఏ ల పై జరుగుతున్న పని భారం తగ్గించాలని పనికి తగ్గ వేతనం 25 రూపాయలు ఇవ్వాలని అర్హత ఉన్న వివో ఏ లను సీసీలుగా పదోన్నతి కల్పించాలని అన్నారు. జీవో నెంబర్ 58 సవరించాలని గౌరవేతను వ్యక్తిగత ఖాతా నందు జమ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన డ్రెస్ కోడ్ కల్పించాలని ఐడి కార్డులు ఇవ్వాలని ట్యాబు నెట్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. గ్రేడింగ్ విధానం రద్దు చేయాలని చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారుమండల కమిటీ అధ్యక్షుడిగా కు ఐకెపి వివో ఎలా సింగరేణి మండల కమిటీ అధ్యక్షులుగా కుర్ర శ్రీనివాసరావు మండల కార్యదర్శిగా ధారావత్ సంగీత కోశాధికారిగా పప్పుల నిర్మలను ఉపాధ్యక్షులుగా ధారావత్ బుజ్జి సహాయ కార్యదర్శిగా తురపాకా విజయనిర్మల గౌరవ అధ్యక్షురాలుగా ఇరప సువాసిని ఎన్నుకున్నారు. అదేవిధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా వర్మావత్ కోటి పోతు రమాదేవి ని ప్రచార కార్యదర్శిగా కొలిశెట్టి శ్రీనివాసరావును గౌరవ సలహాదారులుగా ఎలుక లాజరును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన సదుపాయాలు

## విద్యార్థులకు 21 వస్తువుల కిట్ పంపిణీ

## ఎంఈఓ హెచ్ఎం లు పాపాలాల్ అజ్మీర్ శంకర్

*కారేపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు ప్రభుత్వం కల్పించిందని మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ హెచ్ఎంలు పాపాలాల్ అజ్మీర శంకర్ లు అన్నారు. మండల పరిధిలోని మాదారం గుంపెల్ల గూడెం గ్రామంలో శనివారం నిర్వహించిన బడిబాట అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోయే విద్యా



సంవత్సరం నుంచి విద్యార్థులకు 21 వస్తువుల కిట్టును ప్రభుత్వ అందజేస్తుందన్నారు అదేవిధంగా పిల్లలకు పోషక పదార్థాలు గల అల్పాహారాన్ని ప్రతిరోజు అందించే ప్రణాళికను అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మరియు ఉచిత సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు వంటి సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతున్నదని, తల్లిదండ్రులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు., విద్య అనేది పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ముఖ్యమైన సాధనమని, మంచి పునాది కోసం ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేయాలని సూచించారు. , ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా గ్రామ స్థాయిలో విద్యా ప్రమాణాలను పెంచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాగంటి నాగేశ్వరరావు సర్పంచ్ కృష్ణవేణి పంచాయతీ సెక్రటరీ సంతోష్ కుమార్ ఉపాధ్యాయులు హరీష్ సమ్మయ్య ఉమా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కండి

## సమస్యల పరిష్కారమే ఎజెండాగా పని చేయాలి

## ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్

*కారేపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీల అభివృద్ధిలో వార్డు సభ్యులు భాగస్వామ్యులై ఉండాలని స్థానిక సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేయాలని మండల పంచాయతీ అధికారి రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం ఆ ప్పాయి గూడెం గ్రామంలో గల రైతు వేదిక నందు శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు శనివారం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సమస్యలపై అవగాహన కల్పించే క్రమంలో వార్డు సభ్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రధానంగా వార్డుల వారీగా సమస్యలను గుర్తించడంతోపాటు పాలకవర్గ సమావేశాల్లో వాటి పరిష్కారానికై చొరవ చూపాల్సిన అవసరం వార్డు సభ్యులకు ఉందన్నారు. పంచాయతీ అభివృద్ధి కేవలం సర్పంచి తోనే కాకుండా పాలకవర్గ సభ్యుల పనితీరుపై ఆధారపడి ఉంటుందన్నారు. పంచాయతీల్లో ప్రధానంగా పారిశుధ్యం త్రాగునీరు వీధిలైట్లు సమస్యలపై సంబంధిత వార్డు సభ్యులు తెలుసుకొని సమావేశాల్లో వాటి పరిష్కారానికై చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్,ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి ్మ రాజు, ట్రైనర్స్, పంచాయతీ కార్యదర్శులు వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ముచ్చర్ల కబరస్థాన్ లో ముళ్ళ పొదలు తొలగింపు

## రోడ్డు పనులు పరిశీలించిన సర్పంచ్ లూసీ

*కామేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామం లోని కబరస్థాన్ లో ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో



శనివారం తొలగించి శుభ్రం చేశారు.కబర స్థాన్ కు వెళ్లే దారి,కబర స్థా న్ లో ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను తొ లగించడం జరిగింది.అనంతరం మిషన్ భగీరథ పనులను పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ తో కలిసి సర్పంచ్ పరిశీలిం చారు.అదే విధంగా పెద్దమ్మ తల్లి గుడి నుండి జగన్నాథ్ తండా వరకు జరుగు తున్న రోడ్డు,డ్రైనేజీ పనులు కూడా వారు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచా యతీ సిబ్బంది పాల్గొన్నారు.

# భీమిరెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలి..

## బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

*కూసుమంచి, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త) :*

పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సాయంత్రం జరిగిన నిరసన కార్యక్రమంలో దగ్గర నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ని అవమానించారని, వారు దేశ ప్రధాని నరేంద్ర మోడీకి భేషరతుగా క్షమాపణ చెప్పాలని బీజేపీ జిల్లానాయకులు గుండా ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తప్పుగా మాట్లాడారని, ఆయన మాటలు వక్రీకరించి, వారితో పాటు దేశ



ప్రధాని నరేంద్ర మోడీని అవమాన పరిచిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఒక బాధ్యతాయుతమైన హోదాలో కొనసాగుతూ, అటువంటి కార్యక్రమంలో పాల్గొన్న భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తన నిజమైన నైజం తెలియజేసేలా ప్రవర్తించారన్నారు. దేశం కోసం ప్రధాని మోడీ నిరంతరం, నిర్విరామంగా అహర్నిశలు విశ్రాంతి లేకుండా కష్టపడుతుంటే ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దిష్టి బొమ్మ తగల పెట్టడం వారి జుగప్సా కర రాజకీయానికి నిదర్శనం అన్నారు. ఆర్థిక రంగంలో ప్రపంచలోనే నాలుగవ స్థానంలో దేశాన్ని నిలిపి అభివృద్ధిలో దేశాన్ని మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ ని చూస్తూ జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. మహిళా బిల్లును అడ్డుకొని అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ కి మహిళల పట్ల ఉన్న చిత్త శుద్ధి తెలియచేశారన్నారు. అదేవిధంగా చరిత్రలో కాంగ్రెస్ మహిళల వ్యతిరేక పార్టీగా మహిళల ద్రోహి పార్టీ గా నిలిచిపోయిందన్నారు. ఇదంతా దేశంలోని మహిళా లోకం ఓ కంట కనిపెడుతూనే ఉందన్నారు. ఇప్పటికైనా జరిగిన తప్పిదనాన్ని ఒప్పుకొని, క్యాంప్ కార్యాలయం ఇంచార్జీ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చెప్పకపోతే బీజేపీ ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయం ముట్టడించి, క్యాంప్ కార్యాలయంలోనికి అడుగు పెట్టకుండా అడ్డుకుంటాం అని హెచ్చరించారు.

# కొణిజర్ల మండలంలో నేడు చారిత్రాత్మక హిందూ సమ్మేళనం

*కొణిజర్ల ఏప్రిల్ 18 ప్రభాత వార్త :*

మండల పరిధిలోని తనికెళ్ల గ్రామంలో నిర్వహించనున్న "హిందూ సమ్మేళనం"కు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. హిందూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ సమాజంలో ఏకాత్మతా భావాన్ని బలోపేతం చేయాలనే లక్ష ్యంతో ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం తనికెళ్ల మెయిన్ రోడ్డు సాక్షి ఆఫీస్ ఎదురుగా 19 (ఆదివారం)సాయంత్రం 6:00 ప్రారంభం అవుతుందని. దీనికి విశిష్ట అతిథిగా రామడుగు నరసింహాచార్య స్వామి ,ముఖ్య అతిథిగా సంకేపల్లి కీర్తనా రెడ్డి పాల్గొంటున్నట్లు ప్రకటించారు.ప్రజలందరూ కుటుంబ సమేతంగా హాజరై ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పిలుపునిచ్చారు.

# దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ.

**మొక్కజొన్న క్వింటా రూ. 2400.. మద్దతు ధర.**

**మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన వైరా నియోజకవర్గ శాసన స భ్యులు మాలోతు రాందాస్ నాయక్.**

*ఏన్కూ రు,ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

:రైతు సంక్షేమమే..ప్రజా ప్రభుత్వ ధ్యేయమని..దేశానికి అన్నం పెట్టే అన్నదాత లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని..వైరా నియోజకవర్గ శాసన స భ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన ఏన్కూ రులో ది.ప్రాథమిక వ్యవసాయ స హకార పరపతి సంఘం..లి.గార్ల ఒడ్డు వా రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వైరా నియో జకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కొబ్బరికాయ కొట్టి..రి బ్బన్ కట్ చేసి ప్రారంభించారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలను ఆయ న అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాలోతు రాందాస్ నాయక్ మా ట్లాడుతూ..రైతులకు మెరుగైన మార్కెట్ సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యం అని ఆయన తెలిపారు.ఈ కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు తగిన ధర లభించి..వారి ఆదాయం పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్య క్తం చేశారు.రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అ న్నారు.రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వం కొనుగోలు చేయడం జ రుగుతుందని ఆయన అన్నారు.మొక్కజొన్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ని ర్ణయించిన మద్దతు ధర క్వింటాకు రూ.2400..అందిస్తున్నామని రైతులు కొ నుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.కొను గోలు కేంద్రాలలో అమ్మడం ద్వారా మధ్యలో దళారుల ప్రమేయం లేకుండా మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన సూచించారు.రైతులను మో సం చేస్తే సహించేది లేదని..దళారులను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులను రాజులను చేయాలని సంకల్పంతోనే ప్రజా ప్రభుత్వం అనేక సంక్షే మ అభివృద్ధి పథకాలను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.రైతు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా..పంటకు సరి అయిన మద్దతు ధర..ల భించేలా ప్రభుత్వం ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రా ధాన్యత కలిగిన అంశమని ఆయన అన్నారు.రైతు సంతోష ముగా ఉంటేనే.. దేశం అభివృద్ధి సాధిస్తుందని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో రైతులకు మేలు చేసే విధంగా అనేక నిర్ణయాలు తీ సుకుంటున్నామని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వ ములో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశకు తీసుకెళ్తున్నామని ఆయన తెలి పారు.మొక్కజొన్నల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అధికారుల కు ఆయన సూచనలు చేశారు.అలాగే కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు.. తాగునీరు..టెంట్లు..ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆయ న ఆదేశించారు.కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదు ర్కోకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశిం చారు.రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు.సీ ఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ..రైతు సంక్షేమానికి అ నేక పథకాలు అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.కళ్యాణ లక్ష్మి ్మ..షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరం.కళ్యాణ లక్ష్మి ్మ..షాది ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటి వని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నా రు.మండల కేంద్రమైన ఏనుకూరులో కళ్యాణ లక్ష్మి ్మ..షాదీ ముబారక్ చెక్కుల ను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ..ఆడపడుచు పెళ్లి చేసి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులతో స తమతమవుతున్న తరుణంలో ప్రభుత్వం పెళ్లి కానుక కింద కళ్యాణ లక్ష్మి ్మ.. షాదీ ముబారక్ మంజూరు చేస్తుందన్నారు.పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని..కళ్యాణ లక్ష్మి ్మ..షాదీ ముబారక్..ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని..వృధా కాకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. ఆడపిల్లలకు పెళ్లి చేసిన వెంట నే ఆధారాలతో సహా..సంబంధిత అధికారి వద్ద అప్లై చేసుకున్న వెంటనే క ళ్యాణ లక్ష్మి ్మ చెక్కులు ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు.ఈ పథకం ద్వారా పేద మహిళలకు ఎంతో తోడ్పాటు కల్పించిందని ఆయన అన్నారు.చెక్కులు వచ్చిన దంపతులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్య క్రమంలో ఎంపీడీవో ఇన్చార్జి తుమ్మలపల్లి కృష్ణ,ఎంపీ ఓ జీవీఎస్ నారాయణ, మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్,మండల రెవెన్యూ ఆర్.ఐ శ్రీనివాసరావు, మండల గ్రామ రెవెన్యూ ఆఫీసర్ చర్ల శ్రీనివాసరావు,ఏఎంసీ చైర్మన్ గుగ్గులో తు లచ్చిరాం నాయక్,మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,సొసైటీ ఇన్చార్జి సె క్రెటరీ ఎస్.కె నాగుల మేరా,వ్యవసాయ మార్కెట్ ఇన్చార్జి సెక్రటరీ అనూష, మండల విస్తరణ అధికారులు బాలకృష్ణ, కమలాకర్,అశోక్, భాగ్యలహరి,న వ్య, యూత్ మండల అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,తాళ్లూరి నవీన్,మో దుగు నాగరాజు, వాసిరెడ్డి నాగేశ్వంౕరావు,మేడ ధర్మారావు,మాదినేని లెనిన్, సా మేలు, కొప్పుల ప్రభావతి రెడ్డి,వీరు నాయక్,వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు మెంబర్లు ,గ్రామపంచాయతీ కార్యదర్శులు,కాంగ్రెస్ పా ర్టీ కార్యకర్తలు, మండల నాయకులు,వివిధశాఖల



## వాహనదారులు వాహనం నడిపేటప్పుడు కుటుంబ సభ్యులు గుర్తుకు రా వాలి.

**వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలి.**

**ఏన్కూరులో అరైవ్..అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న కల్లూరు ఏసీపీ వసుం ధర యాదవ్ ఐపీఎస్.**

*ఏన్కూ రు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :*

వాహనదారులు వాహనం నడిపేటప్పుడు తమ కుటుంబ సభ్యులను దృష్టి లో ఉంచుకొని వాహనాలు నడపాలని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఐ పీఎస్ అన్నారు.మండల కేంద్రమైన ఏన్కూరు ప్రధాన సెంటర్ లో ఏన్కూరు ఎస్ఐ నారబోయిన సంధ్య ఆధ్వర్యంలో..తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా..అరైవ్.. అలైవ్ (రోడ్డు సేఫ్టీ) కార్యక్రమం నిర్వహించి..రోడ్డు భద్రత గురించి ప్రజలకు..వాహన దారులకు..కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఐపీఎస్ అవగాహన కల్పించా రు.తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు..పోలీస్ శాఖ అత్యం త ప్రాధాన్యతనిస్తూ..అమలు చేస్తున్న అరైవ్..ఆలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమ ములో భాగంగా..రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి..వాహనదారులతో..ప్ర జలతో ప్రత్యేకంగా..రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన భద్రత ప్రతిజ్ఞను స్వ యంగా చదువుతూ..వారి అందరితో చేయించారు.ఈ సందర్భంగా ఏసీపీ వ సుంధర యాదవ్ ఐపీఎస్ మాట్లాడుతూ..అరైవ్..ఆలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష ్యం ప్రజల్లో రోడ్డు భద్రతపై..ప్రాథమిక చైతన్య కల్పించడం అని..ఇంటి నుం చి తగిన రక్షణతో వెళ్లి..మరల తిరిగి సురక్షి తంగా ఇంటికి చేరుకోవాలన్నా ఉ ద్దేశం అని ఆమె తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్య ము ఎంతో ముఖ్యమని..రోడ్డు భద్రత కేవలం..పోలీస్ బాధ్యత మాత్రమే కా కుండా .. ప్రతి పౌరుడు బాధ్యత మాత్రమే కాకుండా..ప్రతి పౌరుడు కర్తవ్యం అని ఆమె స్పష్టం చేశారు.నిత్యం రోడ్డుపై వెళ్లే ప్రతి వాహందారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆమె అన్నారు..రాంగ్ డ్రైవింగ్..ఆపోజిట్ డ్రైవింగ్ చేయడం..సెల్ ఫోన్ డ్రైవింగ్..ట్రిపుల్ రైడ్ వం టి..ట్రాఫిక్ నియమాలను పాటించని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వటం తో పాటు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అ ని ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు.మీ కుటుంబ యోగక్షేమాలను దృష్టిలో పెట్టుకొని..వాహనాలను నడపాలని ఆమె అన్నారు. మద్యం సేవించి వాహ నాలు నడపడంతో ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలు రోడ్డునపడుతున్నా యని ఆమె వివరించారు.మద్యం సేవించే వాహనం నడప రాదని ఆమెహెచ్చ రించారు.అలాగే మైనర్ల పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని..అలా చేస్తే వాహన యజమాని పై కేసు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు.ట్రాఫిక్ సిగ్నల్స్ ను గౌరవిస్తూ వాహనాలు నడపడం ప్రతి పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు.ఒ క చిన్న తప్పిదం..ఇరువైపుల కుటుంబాలను తీవ్ర విషాదం లోకి నెడుస్తుంద ని ఆమె అన్నారు.హెల్మెట్ ధరించడం..సీట్ బెల్ట్ వినియోగించడం..మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి కనీస ప్రాథమిక నియమాలను త ప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతోపాటు..లైసెన్స్..వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి ఉం డాలని ఆమె అన్నారు.ప్రజల్లో అవగాహన పెంచి రోడ్డు ప్రమాదాలు తగ్గించడ మే ప్రధాన లక్ష ్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలి పారు.ముఖ్యంగా వాహనంపై ప్రయాణించే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడ వద్దని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారబోయిన సంధ్య ,హె డ్ కానిస్టేబుల్ శ్రీహరి, రాజేందర్,పోలీస్ సిబ్బంది వినయ్,శంకర్,ప్రసాద్,ఆ టో డ్రైవర్లు, వాహనదారులు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు,తదితరులు పాల్గొ న్నారు.



## రైతులకు అందుబాటులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు

**కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి రైతులు మద్దతు ధరను పొందాలి**

**దళారీల బారిన పడి నష్టపోవద్దు రైతుల అభివృద్ధి సంక్షేమమే**

**ప్రజా పాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**

**తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

*కామేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:*

రైతులకు అందుబాటులో ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.కామేపల్లి మండలం కొండాయిగూడెం సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు,మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి, ఉద్యాన అధికారి ఆకుల వేణు,



సొసైటీ పర్సన్ ఇన్చార్జి శృతి తో కలసి శనివారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో రైతులను ఉద్దేశించి గోపాల్ రెడ్డి మాట్లాడారు. అందుబాటులో నెలకొల్పిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్నలను విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరలను పొందాలని కోరారు.రైతులు మధ్య దళారీల బారినపడి నష్టపోవద్దని అన్నారు.రైతుల అభివృద్ధి సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ ప్రధాన లక్ష ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లుమాలోత్ బావ్ సింగ్, గుగులోత్ గబ్రు నాయక్,ఆత్మ డైరెక్టర్ దమ్మాలపాటి సత్య నారాయణ, రైతులు, ఏఈఓ భాస్కర్, సొసైటీ సిబ్బంది, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఉపా ధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్,మద్దినేని రమేష్ బాబు,తోటకూరి శివయ్య,ఏపూరి మహేంద్ర కుమార్,ధనియాకుల హనుమంతరావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్ల వేణు,మాజీ ఎంపీటీసీలురామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష ్మయ్య, మండల కాంగ్రెస్ నాయకులు దేవేండ్ల రామకృష్ణ, దిండిగాల శబరినాథ్, నల్లమోతు వెంకట నరసయ్య,అజ్మీర రాందాస్ నాయక్, సొసైటీ సీఈవో దొడ్డ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధరావత్ సంత్య నాయక్ మృతి తీరనిలోటు సేవలు మరువలేనివి

**తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

*కామేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామాని కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు ధరావత్ సంత్య నాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెంద టం చాలా బాధాకరమని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మం డల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష ్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి అన్నారు.శనివారం సంత్య నాయక్ పార్థివ దేహాన్ని సందర్శించి పూ లమాలలు వేసి నివాళులర్పించారు. నాయక్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.సంత్య నాయక్ మృతి తీరని లోటు అని వారి సేవలు మరువలే ని వని పేర్కొన్నారు.వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకు లు దేవేండ్ల రామకృష్ణ, దొడ్ల వేణు నల్లమోతు వెంకట నరసయ్య, మాలోత్ మున్నా నాయక్, బాలు నాయక్, గ్రామస్తులు, రాజకీయ పక్షాల నాయకులు పాల్గొన్నారు.



# వ్యవసాయ మంత్రి సారూ..
# మక్క" రైతులపై కనికరమే లేదా..?

**సొసైటీ కొనుగోలు కేంద్రాల్లో గందరగోళం..**

**గన్నీ సంచులు లేవు, కాంటాలు వేయరు..**

**లారీలు దొరికేది లేదు..!**

**అర్ధరాత్రి దాకా ఆన్లైన్ కోసం నిరీక్షణ...**

**అన్నీ రైతులే తెచ్చుకోవాలని అధికారుల హుకుం.**

**.గన్నీ సంచులు, లారీలకోసం..**

**కొణిజర్ల మొక్కజొన్న రైతులు రోడడెక్కి ఆందోళన...**

*కొణిజర్ల ఏప్రిల్ 18ప్రభాత వార్త :*

దేశానికి అన్నం పెట్టే రైతు రాజ్యంలో నేడు అడుగడుగునా కష్టాలే.. ఓ ప్రక్క దళారీలు రైతు రెక్కల కష్టాన్ని దోచుకోవడంతో పాటు, మరో ప్రక్క ప్రభుత్వం తరుపున సొసైటీల ద్వారా మొక్కజొన్నలు కొనుగోలుకు శ్రీకారం చుట్టినా చుట్టినా అట్టి ప్రక్రియలో గన్నీ సంచులు దొరక్క, కాంటాలు సకాలంలో వేయక, ఒక్క వేల వేసిన మిల్లర్లకు తరలించడానికి లారీలు దొరికే పరిస్థితి లేక అడుగడుగునా అడ్డంకులు చుట్టుముట్టి రైతు గతి అగమ్య గోచరంగా దాపారించడంతో..వ్యవసాయ మంత్రి సారూ రైతులపై కనికరమే లేదా అంటూ.. ప్రశ్నిస్తూ ప్రభుత్వ యంత్రాంగ తరుపై అగ్రహించి శనివారం నాడు కొణిజర్ల మండల కేంద్రంలో ఖమ్మం వైరా జాతీయ రహదారిని దిగ్బందించి నిరసన ఆందోళన చేపట్టి ప్రభుత్వ తెరుపై విమర్శలు గుప్పించినారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యాతో నష్టం వాటిల్లినా, తట్టుకొని ఆరుగాలం చెమటోడ్చి పంట పండించినా అమ్మబోయే సరికి, ప్రభుత్వం ఒక్కో ఎకరానికి 26క్వింటాలేనని కొతపెట్టి నిండా ముంచిందని, అదీ కాక కాటాలు వేసుకోవాలంటే గన్నీ సంచులు దొరికేది లేదని, ఏదోలా కాటాలు వేసుకొని మిల్లర్లలు తరలించాలన్నా లారీలు దొరికేది లేకపోగా, అట్టి ఆన్లైన్ ప్రక్రియకు సిబ్బంది కొరతతో అర్ధ రాత్రులు వరకు నిరీక్షి స్తున్న దుస్థితి.. ఇదేంటని సంబందించిన అధికారులను ప్రశ్నిస్తే.. వారు అందుబాటులో లేవు..అన్నీ రైతులే తెచ్చుకోవాలని, హుకుం చెప్పడంతో చేసేదిలేక ఆందోళన చేపట్టవలసిన దుస్థితి వచ్చిందని, స్థానిక వ్యవసాయ మంత్రి జిల్లాలోనే ఇలాంటి ఇబ్బందులు ఉంటే ముందుకు సాగేదెట్లా.. రైతులపై కనికరంమే లేదా అంటూ వాపోయారు. తక్షణమే వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు స్పందించి,సొసైటీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న గందరగోళంపై ద్రుష్టి సారించి, రైతులను ఆదుకోవాలని ముక్త కంఠంతో కోరుతున్నారు.ఏది ఏమైనా మండలంలో మొక్కజొన్న పంట ఎంత విస్తీర్ణంలో వేశారు అనే అంచనాకు తగ్గట్లు సంబందించిన వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడం వల్లనే... నేడీదుస్థితి దాపరించిందనేది అక్షర సత్యం..కావున ఇట్టి అధికారుల నిరక్ష ్య వ్యవహారంపై చెర్యలు తీసుకోవాల్సినా అవసరం ఎంతైనా ఉందని పలువురు నాయకులు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు కోరుతున్నారు.



## చెరువులో పడి వ్యక్తి మృతి

*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*



చెరువులో పడి ఓ వ్యక్తి మరణించిన సంఘటన శనివారం వెలుగుచూసింది. మండల పరిధిలోని ఆసుపాక పెద్ద చెరువు వద్ద చేపల కాపలాదారుడిగా ఎపికి చెందిన కట్టం ఎర్రప్ప పనిచేస్తున్నాడు. ఎర్రప్ప రెండు రోజులుగా కనిపించకుండా పోయాడు. ఈ క్రమంలో శనివారం చెరువులో శవమై తేలడంతో గ్రామంలో కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీస్లు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓర్సు రమేష్ కుటుంబ సభ్యులకు రాయల పరామర్శ

*తల్లాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

ఇటీవల సిపిఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను శనివారం కాంగ్రెస్ నాయకులు రాయల రాము పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ లేని లోటు కుటుంబానికి తీరని లోటుతో పాటు తనను కూడా వ్యక్తిగ తంగా నష్టమని వాపోయారు. ఈ సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## గొర్రెలపైకి దూసుకెళ్లిన కోళ్ల వ్యాన్ 40 గొర్రెల మృతి

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:*

మణుగూరులోని సీ ఎస్ పీ సమీపంలో శనివారం కోళ్లను తీసుకెళ్తున్న వ్యాన్ అదుపుతప్పి రోడ్డుపై ఉన్న గొర్రెల మందపైకి దూసుకెళ్లింది. ఈ



ప్రమాదంలో సుమారు 40 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి.రోడ్డుపై గొర్రెలు వెళుతుండగా వేగంగా వచ్చిన వ్యాన్ డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు ఈ ప్రమాదం లో సుమారు 40గొర్రెల మృతి చెందగా యజమానికి భారీ ఆర్థిక నష్టం జరిగిందని ప్రమాదం ఆ మార్గం గుండా వెళ్తున్న వారు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది.

## చెట్టును డీ కొట్టి యువకుడి మృతి

*అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 18:*

ప్రయాణంలో మూలమలుపు వద్ద వేగాన్ని అదుపు చేయలేక చెట్టును ఢీకొని అశ్వాపురం మండలం తుమ్మలచెరువు గ్రామ పంచాయతీకి చెందిన కొమరం మహేష్ (34) అనే యువకుడు మృతి చెందాడు. మృతుడి భార్య మల్లురమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారి బంధువులు భద్రాచలంలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం రాత్రి మహేష్ తుమ్మలచెరువు నుండి భద్రాచలం తన టు వీలర్ తో వెళుతుండగా నెల్లిపాక గ్రామ శివారులో ఉన్నటువంటి మూలమలుపు వద్ద చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం ఉదయం గ్రామస్తులు చూసి స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి భౌతికకాయాన్ని పోస్టుమార్టం కొరకు మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు






## ఉద్రిత్తతకు దారి తీసిన మత్స్యకార సొసైటీ వివాదం

**తుమ్మలకుంటలో దూరి చెరువును లూటీ చేసిన పలువురు**

*కారేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

మత్స్యకార సొసైటీ వ్యవహారం తీవ్ర వివాదంగా మారడంతో గేట్ కారేపల్లి పరిధిలోని తుమ్మలకుంట దూరి చెరువును పలువురు పోవడంతో



ఉద్రిక్తంగా మారింది. సింగరేణి మండలం గేటుకారేపల్లి గ్రామంలో మత్స్యకార సొసైటీ వ్యవహారం తీవ్ర వివాదంగా మారి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. సంబంధిత అధికారుల నిరక్ష ్యంల్ల కారణంగా సమస్య మరింత ముదురడంతో గ్రామస్తుల మధ్య వాగ్వాదాలు చోటుచేసు కుంటున్నాయి. 2011 సంవత్సరం నుండి కొనసాగుతున్న ఈ మత్స్యకార సొసైటీ కార్యకలాపాలపై ప్రస్తుతం అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సొంత పట్టా భూములు దేవదాయ భూములపై సొసైటీ ఏర్పాటు ఎలా జరిగిందని సందేహాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తప్పిదంతోనే సొసైటీ ఏర్పడడం జరిగిందని సంబంధిత అధికారులపై కేసులు అయినట్లు తెలుస్తుంది.ఇదిలా ఉండగా, తుమ్మలకుంట చెరువులో గ్రామస్తులు దూరి చేపల వేట చేపట్టడంతో సొసైటీకి లక్షల్లో నష్టం వాటిల్లిందని సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పరిస్థితి అదుపులోకి తీసుకురావడానికి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సొసైటీ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## పిండిప్రోలు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు బలవన్మరణం.

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 18(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండల పరిధిలో గోల్ తండ గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్ అనే ఉపాధ్యాయుడు శనివారం ఖమ్మం దాన్వాయిగూడెం రైల్వే గెట్ వద్ద రైల్ కు ఎదురెళ్లి!!!బలవన్మరణాకి పాల్పడ్డట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. దివ్యాంగుల విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయ డుగా,2024లో హార్హత పొంది, పిండిప్రోలు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఐదు రోజుల క్రితం ప్రేమ్ కుమార్ కు వివాహం కూడా నిశ్చయమైనట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఈలోపే ఇలా బలవన్మరణాకి పాల్పడటంతో కుటుంబ సభ్యులు తీవ్రమైన దుఃఖంలో మునిగిపోయారు. ప్రేమ్ కుమార్ గ్రామంలో ఎంతో నీబద్ధతతో ఉంటాడని అందరని కలుపుకుపోయేవాడని గ్రామస్తులు తెలుపుతున్నారు. అలాంటి మంచి వ్యక్తి ఇలా అకాల మరణం చెందడం గ్రామానికి తీరనిలోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## రేగులగండి చెరువులో విద్యార్థి గల్లంతు

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:*

మణుగూరు మండలంలోని రేగుల గండి చెరువులో విషాద ఘటన చోటుచేసుకుంది. మండలం లోని ఓ ప్రవేట్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు శనివారం చెరువులో సరదాగా స్నానం చేయడానికి దిగగా ఓ విద్యార్థి అకస్మాత్తుగా గల్లంతయ్యాడు. మణుగూరు మండలంలోని ఓ ప్రవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు పీవీ కాలనీకి చెందిన శశిధర్,అశ్వాపురం మండలంకు చెందిన గిరిధర్, మణుగూరు ఆదర్శనగర్ కు చెందిన నక్కా హర్షవర్ధన్ లు శనివారం పాఠశాల ముగిసిన అనంతరం రేగుల గండి చెరువులో స్నానానికి దిగారు.ముగ్గురిలో ఒకరైన హర్షవర్ధన్ (14)చెరువులో గల్లంత య్యాడు.ఈ సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మణుగూరు సీఐ పాటి నాగబాబు ఘటన స్థలాన్ని పరిశీలించి, గల్లంతైన విద్యార్థి కోసం గాలింపు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.

